
నమస్తే తెలంగాణ
వరంగల్ అర్బన్
వాతావరణం గరిష్ఠం 30 కనిష్ఠం 12
ఆదివారం 31, డిసెంబర్ 2017 ntnews.com ntwarangal.com పేజీలు : 20

సబ్ అర్బన్
ntnews.com ntwarangal.com

నిరుపేదల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి, షాదీముబారక్
- సీఎం కేసీఆర్ పాలనలోనే మహిళా సంక్షేమం
- చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే అరూరి రమేశ్


నాగారంలో చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్

హసన్‌పర్తి, డిసెంబర్ 30: నిరుపేదల అభివృద్ధే టీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి, అర్వపల్లి, సిద్ధాపూర్, వంగపహాడ్, ముచ్చర్ల, నాగారం, పెంబర్తి, హసన్‌పర్తి, సీతంపేట, జయగిరి, సుబ్బయ్యపల్లితో పాటు పలు గ్రామాల్లో ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులను కలిసి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు వెళ్లినప్పుడు టీఆర్‌ఎస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఆదరిస్తున్న తీరు ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ మహిళల అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో 48 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తుంటే పండగ వాతావరణంలా ప్రజల కళ్లల్లో సంతోషం చూశానని అన్నారు. రాబోయే కాలంలో ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నాగమల్ల ఝాన్సీలక్ష్మి, బానోతు కల్పన, జెడ్పీటీసీ కొత్తకొండ సుభాష్‌గౌడ్, ఎంపీపీ కొండపాక సుకన్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బండి రజనీకుమార్, రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ అంచూరి విజయ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జక్కు రమేశ్‌గౌడ్, నాయకులు నన్నెబోయిన రమేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజారపు ప్రతాప్

ప్రజలకు సేవకుడిగా పని చేస్తా..

టీఆర్‌ఎస్ నాయకుడు రాజారపు ప్రతాప్

ధర్మసాగర్: ఎలాంటి పదవులు లేకున్నా ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని మాజీ ఎస్సీ కమిషన్ సభ్యుడు, టీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు రాజారపు ప్రతాప్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శనివారం జీవజ్యోతి వెల్ఫేర్ సొసైటీ, ఫాదర్ కొలంబో ట్రస్ట్ ఆధ్వర్యంలో కామినేని గ్రుప్ ఆఫ్ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వైద్య శిబిరాలను నిర్వహించి ఇప్పటి వరకు 100 మందికి కంటి ఆపరేషన్లు, 3 గుండె ఆపరేషన్లు, 60 మందికి ఇతర ఆపరేషన్లు చేయించినట్లు తెలిపారు. త్వరలోనే నియోజకవర్గం కేంద్రంలో మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కామినేని హాస్పటల్ డాక్టర్ ప్రసాద్‌రావు, పీహెచ్‌సీ డాక్టర్ సాజిత హాత్తారే, ఎలుకుర్తి సర్పంచ్ రాంచెందర్‌రావు, ప్రిన్సిపాల్ యండీ సూభాన్, మాజీ ఎంపీపీ యాదగిరి, రఘుపాల్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

హసన్‌పర్తి : మండలంలోని దేవన్నపేటలో పింగిళి బాలికల జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో గ్రామంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. రోడ్డుకిరువైపులా ముళ్ల పొదలను తొలగించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు జూలపెల్లి గీత, గంగారపు రమేశ్, హెచ్‌ఎం ప్రేమానందరెడ్డి, అధ్యాపకులు సత్యవతి, శిరిష, శైలజ పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

కమలాపూర్ : గాలికుంటు నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కృష్ణమూర్తి కోరారు. శనివారం మండలంలోని శనిగరం, మాధన్నపేట గ్రామాల్లో పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిబిరంలో 190 గేదెలు, 217 పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి తిరుపతిరెడ్డి, సిబ్బంది రమేశ్, పోచయ్య, కుమార్ ఉన్నారు.

వేలేరు ఏఎస్సైగా ఉమాకాంత్

ధర్మసాగర్ (వేలేరు) : వేలేరు పోలీసుస్టేషన్ ఏఎస్సైగా ఉమాకాంత్ శనివారం విధుల్లోకి చేరారు. ధర్మసాగర్ పీఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన ఆయన పదోన్నతిపై వేలేరు ఏఎస్సైగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఎస్సై వీరభద్రరావు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కార్మికులకు దుస్తుల అందజేత

ఐనవోలు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని హెల్పింగ్ హండ్స్ సొసైటీ మామునూర్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు చీరెలు, దుస్తులను శనివారం పంపిణీ చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధి మేకల రాణీ డానియల్ తెలిపారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ జేమ్స్‌రాజు, సంఘ పెద్దలు యేసోబ్, దేవానంద్, గోపాల్, సుధాకర్, కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులను జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేర్చాలి

మడికొండ : విద్యార్థులను వారి గమ్యస్థానాలకు జాగ్రత్తగా చేర్చాలని ఇన్‌స్పెక్టర్ రాపెల్లి సంతోష్ సూచించారు. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రైవేటు స్కూల్ బస్సులను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహన పత్రాలను పరిశీలించారు. పరిమితికి మించి విద్యార్థులను బస్సుల్లో తీసుకెళ్లకూడదని సూచించారు.

సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలి

ఆగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు


మామిడితోటను పరిశీలిస్తున్న చైర్మన్ కిషన్‌రావు

ధర్మసాగర్, డిసెంబర్ 30 : రైతులు సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలని రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ లింగంపెల్లి కిషన్‌రావు అన్నారు. ధర్మసాగర్ మండలం రాపాకపల్లె గ్రామానికి చెందిన రైతు పులి సంపత్ సేంద్రియ వ్యవసాయం చేయగా, ఆయన పంట క్షేత్రాన్ని శనివారం జేడీఏ ఉషాదయల్, (డీడీహెచ్) డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సునీత, హెచ్‌వో మధులిక పరిశీలించారు. రైతు సంపత్ సేంద్రియ ఎరువులతో పలు రకాల కూరగాయలు, ఆకుకూరలు, మామిడి తోట, వరి పంట సాగు చేస్తున్న విధానాన్ని వారు పరిశీలించి అభినందించారు. మిగతా రైతులు సంపత్‌ను ఆదర్శంగా తీసుకొని సేంద్రియ పద్ధతిలో పంటల సాగుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ధర్మసాగర్ ఏవో ఎల్ పద్మ, ఏఈవో నర్సింగరావు, అధికారులు ఉన్నారు.

అక్షరాభ్యాసం కిట్ల పంపిణీ


కిట్లను అందజేస్తున్న నిర్వాహకులు

మడికొండ : మడికొండ, రాంపూర్ గ్రామాల్లో నల్ల మల్లారెడ్డి పబ్లికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం అంగన్‌వాడీ, ప్రైమరీ స్కూల్స్‌కు అక్షరాభ్యాసం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దివ్య మాట్లాడుతూ మడికొండలో 11, రాంపూర్‌లో 7 కిట్లను అందించామని చెప్పారు. వీటితో పాటు ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంలకు కూడా కిట్లను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ఫౌండేషన్ డైరెక్టర్ స్నేహ, మేనేజర్ లక్ష్మీ నర్సయ్య, సంపత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, పంతులు, హెచ్‌ఎం మణెమ్మ, అంగన్‌వాడీ టీచర్లు వెంకటలక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమేశ్

న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

హసన్‌పర్తి : గ్రేటర్ 58వ డివిజన్ వంగపహాడ్ ఎంపీపీఎస్‌లో శనివారం కొత్తసంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరూరి రమేశ్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కల్పన, జెడ్పీటీసీ సుభాష్, ఎంపీపీ సుకన్య, తహసీల్దార్ ఉమారాణి, వీడీసీ కుమార్, హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు మెరుగు రాజేశ్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ధర్మసాగర్: మండలంలోని పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన సీహెచ్ నాగరాజుకు ఎమ్మెల్యే రాజయ్య శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.14వేలు మంజూరు కాగా చెక్కును అందజేశారు. ఆయనవెంట ఆకుల కుమార్, ఏఎంసీ డైరెక్టర్ నిమ్మ కవితరెడ్డి, వెంకట్రాజం, ప్రసాద్, ఎర్ర రాంచెందర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కమలాపూర్: మండల కేంద్రంలోని 9వ వార్డులో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ నవీన్‌కుమార్ శనివా రం ప్రారంభించారు. రూ.ఐదు లక్షల నిధులతో పనులను మొ దలు పెట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దశరథం, సర్పంచ్ లు సమ్మయ్య, సంపత్, టీఆర్‌ఎస్ నాయకుడు కుమారస్వా మి, ఈటల భద్రయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

రాజయ్య సేవలు మరువలేనివి

ఎల్కతుర్తి: అటెండర్‌గా రాజయ్య అందించిన సేవలు మరవలేనివని తహసీల్దార్ మల్లేశం పేర్కొన్నారు. శనివారం పబ్బుల రాజయ్య పదవీ విరమణ కార్యక్రమం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాజయ్యను ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీటీ రామారావు, సీనియర్ అసిస్టెంట్ రజనీ, జూనియర్ అసిస్టెంట్ సతీశ్, ఆర్ఐ సదానందం, ఉద్యోగులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గ్యాస్ పంపిణీ

కమలాపూర్ : మండల కేంద్రంలో రాజీవ్ ఇండేన్ గ్యాస్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎంపీపీ లక్ష్మణ్‌రావు శనివారం గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. మండలంలోని గుండేడు గ్రామానికి చెందిన పది మంది లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు కావడంతో అందజేశారు. కార్యక్రమంలో గ్యాస్ డీలర్ రాజవీను, సిబ్బంది లింగయ్య, రేషన్ డీలర్ దేవేందర్ తదితరులున్నారు.


గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తున్న ఎంపీపీ

నమస్తే తెలంగాణ

వరంగల్

అర్బన్

వాతావరణం

గరిష్ఠం 30°

కనిష్ఠం 12°

ఆదివారం 31, డిసెంబర్ 2017 ntnews.com ntwarangal.com



- జిల్లాకు కలిసొచ్చిన 2017
- నగరానికి వడ్డాణంగా ఔటర్ రింగ్ రోడ్డు
- ఫాతిమా బ్రిడ్జికి సమాంతరంగా బ్రిడ్జి నిర్మాణం
- శంకుస్థాపన చేసిన సీఎం కేసీఆర్
- వరంగల్‌కు స్కోచ్ అవార్డు
- కార్పొరేటర్ అనిశెట్టి మురళీధర్ దారుణ హత్య
- ఈదులకుంట చెరువులో మునిగి నలుగురు విద్యార్థుల మృతి
- కేసీఆర్ కిట్లతో ప్రభుత్వాస్పత్రుల్లో పెరిగిన సాధారణ ప్రసవాలు
- భూ తగాదాల పరిష్కారానికి రికార్డుల ప్రక్షాళన

మధ్య పేజీల్లో

కొన్ని మరకలు అనేక మెరుపులు..!

కొల గమనంలో ఎన్నో మెరుపులు.. మరికొన్ని మరకలు.. కొన్ని చేదు జ్ఞాపకాలు.. అనేక తీపి కబుర్లు.. మొత్తంగా 2017వ సంవత్సరం మరికొద్ది గంటల్లో పూర్తికాబోతోంది. పోతూ పోతూ జిల్లాలోని సంఘటనలు ఒకసారి తిప్పేయండని గుర్తుచేస్తోంది. వరంగల్ నగరాన్ని హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ఈ ఏడాది అనేక కార్యక్రమాలను చేపట్టింది. నగరానికి ఔటర్ రింగ్‌తోపాటు మడికొండలో ఐటీ ఇంక్యుబేషన్ సెంటర్‌ను మంజూరు చేసింది. యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు టాస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. నాలుగు లైన్ల స్మార్ట్ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా మానవ మలమూత్ర వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించింది. ఫాతిమానగర్ బ్రిడ్జికి సమాంతరంగా రెండో బ్రిడ్జి నిర్మాణానికి నిర్ణయించింది. ఆస్పత్రుల్లో ప్రసవించిన ఆడబిడ్డలకు కేసీఆర్ కిట్లను అందజేసే పథకాన్ని ప్రారంభించింది. ఏళ్ల తరబడి భూమి తగాదాల పరిష్కారానికి రికార్డుల ప్రక్షాళన చేపట్టింది. వరంగల్ మహానగర పాలక సంస్థకు అంతర్జాతీయ స్కోచ్ అవార్డు దక్కింది. నగరంలో కార్పొరేటర్ అనిశెట్టి మురళి హత్య తీవ్ర దుమారం రేపింది. 1వ డివిజన్ ఈదులకుంట చెరువులో ఈతకు వెళ్లి నీటమునిగి నలుగురు విద్యార్థుల మృత్యువాత పడిన ఘటన కలిచివేసింది.

– వరంగల్, నమస్తేతెలంగాణ/రెడ్డికాలనీ













యాది 2017

రైతన్నను రారాజు చేయాలనేదే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. నేటి అర్ధరాత్రి నుంచి 24 గంటలపాటు విద్యుత్‌ను అందివ్వనున్న నేపథ్యంలో ఆయన ఎన్పీడీసీఎల్ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 24 గంటల కరెంటు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. వ్యవసాయానికి ముఖ్య ఆధారమైన విద్యుత్‌ను నిరంతరంగా సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. దీన్ని విజయవంతం చేయడంలో రైతులు సహకరించాలని కోరారు. ఆటోమెటిక్ స్టార్టర్లను రైతులే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

– వరంగల్ సబ్‌అర్బన్, నమస్తే తెలంగాణ

వీడ్కోలుకు వేళాయె..

- కొత్త సంవత్సరం వేడుకలకు సర్వం సిద్ధం
- బేకరీల్లో సిద్ధమవుతున్న కేకులు..
- బిర్యానీ సెంటర్లు బిజీబిజీ
- పోటాపోటీగా ఆఫర్లు

- వివరాలు 18లో

రైతన్నే రారాజు

- అదే సీఎం కేసీఆర్ లక్ష్యం
- ఆటోమేటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలి
- సమీక్షలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి -13లో



వ్యసనాలను పాతరేయండి

- 'న్యూ' ఇయర్‌ని ఆహ్వానించండి
- మద్యం, స్మోకింగ్ ఆరోగ్యానికి అనర్థం
- డ్రంక్అండ్ డ్రైవ్, అతివేగం వద్దు
- వ్యాయామం చేయండి
- పట్టుదలతో పనులు పూర్తి చేయండి

ఆధునిక డయాలసిస్ కేంద్రం..!

- గుండె జబ్బుల వార్డుకు సమీపంలో ఏర్పాటు
- వేగవంతంగా సాగుతున్న పనులు
- డీమెడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ
- ఎంజీఎంలో ఇక రోగులకు అందనున్న నిరంతర వైద్య పరీక్షలు



ఎంజీఎం: ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కైన మహాత్మా గాంధీ స్మారక వైద్యశాల (ఎంజీఎంహెచ్)లో ఆధునిక హంగులతో నూతన డయాలసిస్ సెంటర్‌ను నెలకొల్పేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈమేరకు సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన పనులు వేగంగా సాగుతున్నాయి. 14 యంత్రాలతో నెలకొల్పబడుతున్న ఈ కేంద్రంలో రోగులకు నిరంతరంగా వైద్య పరీక్షలు జరగనున్నాయి. మూత్ర పిండాల వ్యాధులతో బాధపడుతున్న రోగుల సంఖ్య పెరుగుతుండటంతో వారికి సకాలంలో డయాలసిస్ చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఖర్చుతో కూడిన వైద్య పరీక్షలు చేయించుకోలేనని పేదలకు ఉచిత సేవలందించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్కార్ దవాఖానలలో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇదిలా ఉంటే మొన్నటి వరకు ఎంజీఎం దవాఖానలో ప్రైవేటు సంస్థకు చెందిన డయాలసిస్ నిర్వహణ గడువు ముగిసిపోయింది. అయితే మూత్రపిండాల జబ్బులతో బాధపడే రోగులకు తెలంగాణ ప్రభుత్వం ఖరీదైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు నడుం బిగించింది. రాష్ట్రంలోని పలు సర్కార్ దవాఖానలలో డయాలసిస్ సెంటర్ల ఏర్పాటునకు కృషి చేస్తోంది. జర్మనీకి చెందిన డీమెడ్ సంస్థ ఆధ్వర్యంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించిందే తడవు ఇప్పటికే పలు దవాఖానలలో డయాలసిస్ సెంటర్లను నెలకొల్పింది. ఇందులో భాగంగా ఇటీవల హైద్రాబాద్‌లోని పలు దవాఖానలలో డయాలసిస్ కేంద్రాలను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో వేయి పడకల సూపర్ స్పెషాలిటీ ఎంజీఎం దవాఖానలో డయాలసిస్ కేంద్రాన్ని నెలకొల్పుతోంది. జర్మనీకి చెందిన ప్రతినిధుల బృందం ఇటీవల ఎంజీఎం దవాఖానను సందర్శించి కేంద్రం ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని ఎంచుకుంది. ఓపీలో వ్యాధి తీవ్రతతో బాధపడే రోగులకు సకాలంలో డయాలసిస్ పరీక్షలు అందని పరిస్థితి నెలకొంది. డయాలసిస్ సమయం (సీరియల్ ప్రకారంగా పరీక్షలు చేస్తుండటంతో) కోసం తమ నెంబర్ ఎపుడొస్తుందోనని ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఈతరుణంలో ఆధునిక వైద్యపరికాలతో నూతన డయాలసిస్ కేంద్రాలను ప్రభుత్వ దవాఖానలలో నెలకొల్పాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. అనూహ్య రీతిలో కార్యాచరణలోకి రావడంతో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు వేగవంతమవుతోంది. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న పాత డయాలసిస్ 5వ అంతస్తులో ఉండటంతో రోగులు, వారి సహాయకులకు ఎంతో ఇబ్బందికరంగా ఉండేది. దీని ని పరిశీలించిన జర్మనీ బృందం అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటోంది. సకాలంలో నాణ్యమైన సేవలందించాలని సంకల్పించిన ఉన్నతాధికారులు, ప్రతినిధుల బృందం గుండె జబ్బుల వార్డు (ఐసీసీయూ-ఇంటెన్సివ్ కేర్ కార్డియాలజీ యూనిట్)కు సమీపంలోని పేయింగ్ గదులను ఎంపిక చేసినట్లు అధికార వర్గాల సమాచారం. దవాఖానలోని కింది అంతస్తులో (గ్రౌడ్ ఫ్లోర్)లో ఏర్పాటు చేయడం వల్ల అందరికీ అనుకూలంగా అందుబాటులో ఉంటుందని నిర్ణయించారు. ఆధునిక హంగులతో నిర్మాణమయ్యే డయాలసిస్ కేంద్రంలో ఎక్కువ సంఖ్యలో యంత్రాలను ఏర్పాటు చేయనున్నారు. దీని వల్ల పదుల సంఖ్యలో రోగులకు సకాలంలో డయాలసిస్ వైద్య పరీక్షలు నిర్వహించొచ్చని కూడా ఈ సందర్భంగా అధికారులు బృందం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిసింది. డయాలసిస్ పరీక్షలు ఆరోగ్యశ్రీ కిందికి వస్తుండటంతో పేద రోగులకు ఎంజీఎంలో ఉచిత సేవలు అందుతాయని అంటున్నారు. వైద్య పరీక్షల కోసం ఆర్థికలేమితో కొట్టుమిట్టాడే రోగుల కోసం తెలంగాణ ప్రభు త్వం డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఎంజీఎం దవాఖాన లో డయాలసిస్ కేంద్రం కోసం పనులు మొదలు పెట్టారు. త్వరలో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలాఉంటే ప్రస్తుత డయాలసిస్ సెంటర్ నిర్వాహకులు ఖాళీ చేసి సెంటర్‌ను అప్పగించి వెళ్లినట్లయితే నూతన డయాలసిస్ కేంద్రం త్వరితగతిన అందుబాటులోకి వచ్చే అవకాశముందని అధికార వర్గాల సమాచారం.




క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జోగు రామన్న

బీసీల అభ్యున్నతికి కృషి

వరంగల్, నమస్తేతెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం బీసీల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తోదని బీసీ సంక్షేమశాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. శనివారం పద్మశాలీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2018 క్యాలెండర్‌ను శనివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత రంగ అభివృద్ధి కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయించారని అన్నారు. దీంతోపాటు వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పద్మశాలీ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిరందాసు యాదగిరి, కోశాధికారి లకుం నవీన్‌రాజ్ కుమార్, నాయకులు రాహుల్‌కుమార్, గుండు శ్రీనివాస్, బాసబత్తిని రాజేశం, గుండు నగేశ్, వేణు, మల్లికార్జున్, శ్రీరాములు పాల్గొన్నారు.

బల్దియాలో నూతన సంవత్సర వేడుకలు

వరంగల్, నమస్తేతెలంగాణ: బల్దియాలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉద్యోగ జేఏసీ అధ్యక్షుడు గౌరీశంకర్, ఈఈలు భిక్షపతి, లింగమూర్తి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మౌనిక జీవన్‌మయి, అకౌంటెంట్ ఉమాకాంత్, డీఈ రవికుమార్, ఏఈ సారంగం, ఉద్యోగులు గజ్జెల రామ్మోహన్, బొట్ల రమేశ్, శ్రీహరి, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.



స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న ఎంవీఐ వేణు, సీఐ శ్రీనివాస్

ప్రైవేట్ పాఠశాల బస్సులపై దాడులు

ఖిలావరంగల్, డిసెంబర్ 30: పాఠశాలల బస్సులపై పోలీసు, రవాణాశాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఇటీవల వరంగల్ రూరల్ జిల్లాలో పాఠశాల బస్సు బోల్తా పడిన నేపథ్యంలో పోలీసు, రవాణాశాఖ అధికారులు స్కూల్ బస్సులపై దృష్టి సారించారు. శనివారం మామునూరు పోలీస్‌స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేసి నిబంధనలు పాటించని బస్సులను గుర్తించి జరిమానా విధించారు. ఈసందర్భంగా మామునూరు సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ రవాణాశాఖ నిబంధనల మేరకు స్కూల్ బస్సులు నడుపాలని, వాటిని ఖాతర్ చేయకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దన్నారు. ఈ తనిఖీలలో ఎంవీఐ కంచి వేణు, ఎంవీఐ ఫహిమాసుల్తానా, మామునూరు ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్లలో పరిశుభ్రత పాటించాలి

ఎంహెచ్‌వో రాజారెడ్డి

వరంగల్, నమస్తేతెలంగాణ: మార్కెట్లలో పరిశుభ్రత పాటించి స్వచ్ఛ మార్కెట్లుగా తీర్చిదిద్దాలని ఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి అన్నారు. శనివారం కుమార్‌పల్లి కూరగాయల మార్కెట్‌లో వ్యాపారస్తులతో స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో వ్యాపారులు ప్లాస్టిక్ బ్యాకు వాడకాన్ని నిషేధించాలని అన్నారు. మార్కెట్‌లో నిర్మించిన టాయిలెట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బహిరంగ మల, మూత్ర విసర్జన చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోలుకొండ శ్రీనివాస్, వావ్ డిప్యూటీ మేనేజర్ జీ రమేశ్, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ఈ -టాయిలెట్లను పరిశీలించిన కుడా చైర్మన్

వరంగల్, నమస్తేతెలంగాణ: నగరంలోని వేయి స్తంభాలగుడి వద్ద ఏర్పాటు చేసిన ఈ టాయిలెట్లను కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి పరిశీలించారు. శనివారం మధ్యాహ్నం కుడా కార్యదర్శి మురళీధర్‌రావు, ఏఈ భరత్‌తో కలిసి ఆయన పరిశీలించారు. దేవస్థానం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ టాయిలెట్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన నేపథ్యంలో అవి పని చేయడం లేదనిఅధికారులు వివరించారు. దీనిపై స్పందిస్తూ రెండు రోజుల్లో మరమ్మతులను చేయించాలని ఆయన అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి

కరీమాబాద్, నవంబర్ 30: ఫార్మసీ రంగంలో ప్రయోగాలు చేపట్టి విద్యార్థులు తెలంగాణ పేరును దశదిశలా చాటాలని తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం అన్నారు. శనివారం ఉర్సు బైపాస్ రోడ్డులోని తాళ్ల పద్మావతి కళాశాలలో బీఫార్మసీ, డీఫార్మసీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి తారతమ్యాలు లేకుండా సోదరభావంతో మెలగాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాల ఎల్లప్పుడు పాటుపడుతుందన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, కళాశాల డైరెక్టర్ తాళ్ల వరుణ్, వైష్ణవి, ప్రొఫెసర్లు సుబుద్ధి, బేతి శ్రీనివాస్, పుష్టి, కల్పనాస్వెయిన్, క్యాంపస్ ఏవో అశ్వాపురం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మరుపల్ల రవి

ప్రజాప్రతినిధులు సహకరించాలి

కరీమాబాద్, డిసెంబర్ 30: తెలంగాణ ఉద్యమకారుల జాబితాను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్ మరుపల్ల రవి అన్నారు. శనివారం ఉర్సు కురుమవాడ కురుమసేవా భవనంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల కోసం జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు బయోడేటాను స్వీకరిస్తామన్నారు. 5, 6 తేదీల్లో వరంగల్ మహానగరపాలక సంస్థ వద్ద, 7,8 తేదీల్లో హసన్‌పర్తి తహసీల్దార్ కార్లాయయం వద్ద, 9, 10 తేదీల్లో ఏకశిలాపార్కులో ఉద్యమకారులు వివరాలు అందజేయాలన్నారు. అనంతరం పలు తీర్మాణాలు చేశారు. కార్యక్రమంలో కందుల చంద్రమోహన్, మురహరి భాగ్యలక్ష్మి, శంకేశి లింగమూర్తి, తమ్మెల శోభారాణి, రహీమున్నీసా, కేతిరి రాజశేఖర్, నెల్సన్, పప్పుల మంజుల, దిండిగాల సోమేశక్వర్, విజయ్‌సింగ్, సోమ మధుకర్, కోడూరి నరేశ్, మెంతుల యాదగిరి, కొడిపాక రమాదేవి పాల్గొన్నారు.



ప్రవచనాలు చెబుతున్న షణ్ముఖశర్మ, హాజరైన భక్తులు

సర్వ శక్తులు శివుడి ఆజ్ఞకు దాసులే..

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 30: సర్వ దేవతలు, శక్తులు పరమశివుడి ఆజ్ఞకు బద్ధులేనని సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. వరంగల్ మహేశ్వరీ గార్డెన్స్‌లో శనివారం శివ మహాపురాణం కార్యక్రమాన్ని పోలా నటరాజ్, శార్వాణి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం షణ్ముఖశర్మ పురాణాలను వివరిస్తూ సంసార బంధంలో ఉంటూ మోక్షాన్ని ప్రసాదించి పశుపతిగా కీర్తించబడిన విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో నకిరేకంటి రామ్మూర్తి, కార్యదర్శి పోలా పశుపతినాథ్, భద్రకాళి శేషు, పడిశాల సుజాత, ఓంప్రకాష్, తోట కిషన్‌రావు, గోపీనాథ్, ప్రవీణ్, విజయ భాస్కర్, శివప్రకాశ్, వీరభద్రయ్య పాల్గొన్నారు.

కాశీవిశ్వేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

కాశీబుగ్గ: ప్రసిద్ధిగాంచిన శ్రీకాశీవిశ్వేశ్వర ఆలయంలో శనివారం సామవేదం శణ్ముఖశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ బయ్యా స్వామి, మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు గుండేటి నరేంద్ర కుమార్, అధ్యక్ష, కార్యదర్శులు వడిచెర్ల సదానందం, ఓరుగంటి కొమురయ్య పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే ఉత్తమ ర్యాంకు

అడిషనల్ కమిషనర్ నాగేశ్వర్




సమావేశంలో మాట్లాడుతున్న ఏసీ నాగేశ్వర్‌రావు, హాజరైన మెప్మా సిబ్బంది

వరంగల్, నమస్తేతెలంగాణ: ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ సర్వేక్షన్-18లో ఉత్తమ ర్యాంకు సాధ్యమవుతుందని అడిషనల్ కమిషనర్ నాగేశ్వర్ అన్నారు. శనివారం కార్పొరేషన్ కౌన్సిల్‌హాలులో స్వచ్ఛ సర్వేక్షన్-18పై ఆర్‌పీ సీవోలతో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వచ్ఛసర్వేక్షన్‌లోని పలు విభాగాలైన స్వచ్ఛతా యాప్, సిటిజన్ ఫీడ్‌బ్యాక్, తడిపొడి చెత్త వేరు చేయడం మరుగుదొడ్ల నిర్వహణ అంశాలు ఉన్నాయన్నారు. వాటిపై మెప్మా సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను చైతన్యం చేస్తూ వారిని భాగస్వామ్యం చేస్తేనే ఉత్తమ ర్యాంకు వస్తుందని ఆయన అన్నారు. నేటి వరకు మాత్రమే స్వచ్ఛతా యాప్ డౌన్‌లోడ్‌కు తుది గడువు అని తెలిపారు. తడిపొడి చెత్తను వేరు చేసే కేటగిరీలో వెనుకబడి ఉన్నందున దీనిపై ప్రజలను పెద్ద ఎత్తున చైతన్యం చేయాల్సిన బాధ్యత ఆర్‌పీలు సీఈవోలపై ఉందన్నారు. ఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ తడిపొడి చెత్తలను వేరు చేసి కార్మికులకు అందించేలా ప్రజలను చైతన్యం చేయడంలో ఆర్‌పీలు కీలకపాత్ర పోషించాలన్నారు. చెత్త సేకరణలో సమస్యలు నివారించడానికి పుష్ కాట్, స్వచ్ఛ ఆటోలకు స్వచ్ఛదూతలను ఏర్పాటు చేశామని అన్నారు. మరి కొద్ది రోజుల్లో 200 స్వచ్ఛ ఆటోలు రానున్నాయని, దీంతో వంద శాతం చెత్త సేకరణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అనిల్, ఉపేందర్, టీఎంసీలు రమేశ్, శ్రీలత, రజిత, సోఫియా, స్నేహ, రమ తదితరులు పాల్గొన్నారు.



అంధుల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆమ్రపాలి

అంధ విద్యార్థుల క్యాలెండర్ ఆవిష్కరణ

పోచమ్మమైదాన్, డిసెంబర్ 30: వరంగల్ పోచమ్మమైదాన్‌లోని లూయీస్ ఆదర్శ అంధుల పాఠశాల విద్యార్థులు బ్రెయిలీ లిపితో ముద్రించిన క్యాలెండర్-2018తో పాటు లూయీ యాజమాన్యం ప్రింటింగ్ ప్రెస్ ద్వారా ముద్రించిన సాధారణ క్యాలెండర్లను కలెక్టర్ ఆమ్రపాలి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ అంధ ఉద్యోగుల, ఉపాధ్యాయుల సంఘం గౌరవ అధ్యక్షుడు కుంట రాజు, అంధ నిరుద్యోగుల సంఘం అధ్యక్షుడు ధనుంజయ్‌కుమార్, పాఠశాల వ్యవస్థాపకుడు కుమారస్వామి, ఉపాధ్యాయులు పాషా, శిరీష, సంతోష్, అశోక్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యలు పరిష్కరిస్తా..

కరీమాబాద్, డిసెంబర్ 30: డివిజన్‌లోని నానమియాతోట, ఆంజనేయస్వామి గుడి సమీపంలోని కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని 21వ డివిజన్ కార్పొరేటర్ మేడిద రజిత అన్నారు. శనివారం డివిజన్‌లోని పలు కాలనీల్లో పర్యటించి, సమస్యలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండా దంపతుల సహకారంతో డివిజన్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతీ కాలనీలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మేడిద మధుసూదన్, బొనగాని మల్లయ్య, సమీన, నీలమ్మ, శ్రీలత, కవిత, పద్మ, ఉమ, రాజేశ్వరి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి కాలనీల్లో పర్యటిస్తున్న కార్పొరేటర్ రజిత

'విజయలక్ష్మి సేవలు మరువలేనివి'

పోచమ్మమైదాన్, డిసెంబర్ 30: సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డాక్టర్ విజయలక్ష్మి సేవలు మరువలేనివని విశ్రాంత ఆచార్యులు కాత్యాయనీ విద్మహే అన్నారు. వరంగల్ దేశాయిపేట సీకేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ విజయలక్ష్మి కళాశాలలో అంకితభావంతో సేవలు అందించారని కొనియాడారు. డాక్టర్ సుధీర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేయూ విశ్రాంతాచార్యులు ఎన్ విజయ, కళాశాల పాలక మండలి సభ్యులు డాక్టర్ కృష్ణమూర్తి, చందా శ్రీకాంత్, సత్యకుమార్, వెంకటరామిరెడ్డి, పూర్వ ప్రిన్సిపాళ్లు, పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా విజయలక్ష్మి, కృష్ణమోహన్ దంపతులను సన్మానించారు.

కాంట్రాక్టర్ల కార్యాచరణ

అందరికీ పనులు నినాదం

వరంగల్, నమస్తేతెలంగాణ: బల్దియా కాంట్రాక్టర్లు కొత్త సంవత్సరంలో కొత్త కార్యాచరణ రూపొందిస్తున్నారు. కార్పొరేషన్‌పై ఆధారపడి కాంట్రాక్ట్ పనులు చేస్తున్న అందరికీ పనులు దక్కాలన్న నినాదంతో ముందుకు పోవాలని నిర్ణయించారు. శనివారం కార్పొరేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు కాంట్రాక్టర్ యూనియన్ పేరుతో ముందస్తు వసూళ్ల పేర పలువురు కాంట్రాక్టర్ల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి పనులు ఇవ్వకుండా తిప్పుతున్న వారికి న్యాయం చేయాలని తీర్మానించుకున్నారు. దీంతోపాటు చిన్న కాంట్రాక్టర్లకు పనులు దక్కకుండా బడా కాంట్రాక్టర్లు ఇప్పటి వరకు అన్యాయం చేశారని పలువురు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. ముందస్తు వసూళ్లతోపాటు కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లుల అంశాన్ని మేయర్ నన్నపునేని నరేందర్ దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించారు. ఇప్పటికే మేయర్‌కు కాంట్రాక్టర్ల సమస్యలను వివరించినప్పటికి మరోమారు ఆయనను కలవాలని కాంట్రాక్టర్లు సమావేశంలో తీర్మానం చేసుకున్నారు. సమావేశంలో సుంకరి రవి, వెంకటస్వామి, రామకృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, రఘు, సాంబరావు తదితరులు పాల్గొన్నారు.



పంపిణీ చేసిన హెల్త్‌కార్డులతో బ్రాహ్మణులు

పేద బ్రాహ్మణులకు అండగా సీఎం

పోచమ్మమైదాన్, డిసెంబర్ 30: బ్రాహ్మణ సంక్షేమానికి సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తూ, పేద బ్రాహ్మణులను ఆదుకోవడంలో ముందున్నారని బ్రాహ్మణ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం మట్టెవాడలోని బ్రాహ్మణ సేవా సమితి కార్యాలయంలో శనివారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేద బ్రాహ్మణుల ఆరోగ్య పరిరక్షణ కోసం 59 మంది లబ్ధిదారులకు రూ.1 కోటి 18లక్షలు కేటాయించారని, సంక్షేమ పరిషత్ ద్వారా హెల్త్‌కార్డులను అందజేశారని కొనియాడారు. వల్లూరి పవన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీఎస్ శ్రీనివాసాచారి, గౌరవ సలహాదారు గుళ్ళపల్లి జయప్రసాద్‌రావు, బాలాజీ, వద్దిరాజు ప్రభాకర్‌రావు, అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విస్సకోట రాజ్‌కుమార్, పురుషోత్తం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పేద బ్రాహ్మణులైన శ్రీవైష్ణవులు, వైదిక బ్రాహ్మణులు, ఆరాధ్యులు, నియోగులకు బ్రాహ్మణ హెల్త్‌కార్డులను పంపిణీ చేశారు.

పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో కళాజాత

ఖిలావరంగల్, డిసెంబర్ 30: మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివనగర్‌లో శనివారంరాత్రి పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. మూఢనమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు, బాల్య వివాహాలు, తెలంగాణకు హరితహారం వంటి వాటిపై ప్రజలకు కళాబృందం సభ్యులు తమ ఆటాపాట ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ నందిరాం మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపి తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగిల్చవద్దన్నారు. అలాగే మూఢనమ్మకాలను విశ్వసించొద్దని, బాల్య వివాహాలు చేయద్దని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోమిశెట్టి శ్రీలత, టీఆర్ఎస్ నాయకులు సోమిశెట్టి ప్రవీణ్, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌లో ఆకస్మిక తనిఖీలు

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 30: వరంగల్ కూరగాయల మార్కెట్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, కార్యదర్శి పోలెపాక నిర్మల శనివారం ఉదయం సుమారు మూడు గంటల సమయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మార్కెట్‌లో అమ్మకాలు సాగిస్తున్న వారి లైసెన్సులు తనిఖీలు చేశారు. సుమారు 40 మంది అక్రమంగా మార్కెట్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించి వారికి జరిమానాలు విధించారు. మార్కెట్‌కు బకాయి ఫీజు చెల్లించని వారి నుంచి బకాయిలు వసూలు చేశారు. మార్కెట్‌కు వచ్చిన బస్తాల లెక్కలు పరిశీలించి, అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లు సమాచారం. కార్యక్రమంలో మార్కెట్ అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న మార్కెట్ కార్యదర్శి నిర్మల

సినీ నటులతో సామగ్రి పంపిణీ

పోచమ్మమైదాన్, డిసెంబర్ 30: సినీ నటి గీతాసింగ్, కమెడియన్ విజయదుర్గ కలిసి నిరుపేదలకు వస్తువులను పంపిణీ చేశారు. నగరంలోని బాలసముద్రంలో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ అనితారెడ్డి ఇంటి వద్ద 'షాపింగ్ ఫర్ పూర్' కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. రాజరాజేశ్వరి అనాథ ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ అనితారెడ్డి పలు రకాల వస్తువులు, బెడ్‌షీట్స్, టిఫిన్ బాక్స్, చీరలు, నోట్‌బుక్స్‌లను అందజేశారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకుగాను సినీ తారలు విచ్చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలు, పేదలు, వికలాంగులకు ఈ వస్తువులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమాన్ని ప్రమోట్ చేసేందుకు తాము వరంగల్‌కు వచ్చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు శివానంద, కరుకాల రామ్‌రెడ్డి, రక్ష, రేణుక పాల్గొన్నారు.



వస్తువులను పంపిణీ చేస్తున్న సినీనటులు గీతాసింగ్, విజయదుర్గ

యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

కరీమాబాద్, డిసెంబర్ 30: యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని మామునూర్ నాల్గో బెటాలియన్ కమాండెంట్ చెరాయిల్ సన్నీ అన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో శనివారం ఉర్సు బైపాస్ రోడ్‌లోని గణపతి ఇంజినీరింగ్ కళాశాలలో శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఫోన్, కంప్యూటర్ వాడకాలు పెరిగాయన్నారు. సరైన అవగాహన లేక యువత తప్పుదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆరెల్లి శ్రీనివాస్, మండల పరుశరాములు, తిరుపతిరావు, సురేందర్‌రావు, శ్రీధర్, సతీష్, అనుపమ, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

కరీమాబాద్, డిసెంబర్ 30: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కౌటిల్య పాఠశాల కరస్పాండెంట్, జిల్లా వడుప్సా కోశాధికారి కోడం శ్రీధర్ అన్నారు. కరీమాబాద్ కౌటిల్య ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలను, పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోడం సబిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నిమాపకశాఖ వార్షిక సమావేశం

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 30: వరంగల్ అగ్నిమాపకశాఖ కార్యాలయంలో శనివారం డివిజన్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్ వార్షిక నివేదికను వివరించారు. గడిచిన సంవత్సర కాలంలో సు మారు రూ.6 కోట్ల ఆస్తి నష్టం సంభవించినట్లు, సుమారు రూ.50 కోట్ల ఆస్తిని కాపాడినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలో నాలుగు అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు అనుమతులు లభించినట్లు డివిజన్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్ తెలిపారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

రెడ్డికాలనీ, డిసెంబర్ 30: పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అన్నారు. పెన్షనర్స్‌డే సందర్భంగా హన్మకొండ కాకతీయకాలనీలోని న్యూగంగా గార్డెన్‌లో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి వినయ్‌భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై 2018 డైరీని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఎమ్మెల్యే తనవంతుగా పెన్షనర్లకు ఆర్థికసహాయన్ని అందించారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. 10 వ పీఆర్సీ కమిషన్ సిఫారసు మేరకు 70 సంవత్సరాలు నిండిన వారికి 15 శాతం అదనపు పెన్షన్ చెల్లించాలని, జూన్ 30, 2018తో 10 వ పీఆర్సీ గడువు ముగుస్తున్నందున కొత్త వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం 20 మంది సీనియర్ పెన్షనర్లను ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జీ వీరస్వామి, ఎం సుదర్శన్, ఖాజామొయినొద్దీన్, వీ రాజమౌళి, కే సుభాష్‌చంద్రబోస్ పాల్గొనగా అంధుల పాఠశాల నిర్వాహకులు ఎన్ కుమారస్వామి, సహృదయ వృద్ధాశ్రమ నిర్వాహకులు యాకూబీ, రిటైర్డ్ కేఎంసీ ప్రిన్సిపాల్ ఇంద్రనారాయణ్, శ్రీనివాసరావు, భద్రాద్రి, నర్సయ్య, గజేందర్, హబీబుద్దీన్, వీరస్వామి, దేవేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రాజాలు, రామకృష్ణ, ఉపేందర్, వెంకటరెడ్డి, వీరయ్య, సోమయ్య, ఈశ్వరయ్య, నీల రాంరెడ్డి, నారాయణరెడ్డి, ఈశ్వరయ్య, నర్సింహులు, రాకె రాజనరేంద్రాచారి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం డైరీ ఆవిష్కరణలో పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్



డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వినయభాస్కర్



టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో

టీయూపీఎస్ టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈవో

హన్మకొండ,నమస్తేతెలంగాణ: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీయూపీఎస్) అర్బన్ జిల్లా శాఖ రూపొందించిన 2018 సంవత్సరం టేబుల్ క్యాలెండర్‌ను డీఈవో కే నారాయణరెడ్డి తన కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. 2018 పదో తరగతి ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానం సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిన్నంటి బాలాజీరావు, ప్రధాన కార్యదర్శి దేవేంద్రాచారి, రాష్ట్ర సహాధ్యక్షుడు చిదురాల సుధాకర్, మహర్షి, రాంరెడ్డి, సోమనర్సయ్యాచారి, సమ్మయ్య, విజయ్‌కుమార్, శ్రీనివాస్, రాంభూపాల్, మూర్తి, బాబురావు, రాకేశ్‌ఖన్నా, విజయభాస్కర్‌రావు, రవీందర్, సుమలత పాల్గొన్నారు.



ఎన్నికైన నూతన కార్యవర్గం

వాకర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

హన్మకొండ,నమస్తేతెలంగాణ: ఉమ్మడి వరంగల్ జిల్లా వాకర్స్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం కేయూ దూరవిద్య కేంద్రం ఆవరణలో జరిగాయి. అధ్యక్షుడిగా దేశిని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా తడక కుమారస్వామి, కోశాధికారిగా చింతం సారంగపాణి, అసోసియేట్ అధ్యక్షులుగా డా.పూజారి సుభాష్, కుమారస్వామి, ముఖ్యసలహాదారులుగా డా.బరుపాటి గోపి, పుల్లూరి సుధాకర్, ఉపాధ్యక్షులుగా దగ్గుల శంకర్, విజయ్‌కుమార్, గిరిజ సంయుక్త కార్యదర్శులుగా మధుసూదన్‌రెడ్డి, నర్సింగరావు, దశరథరాంరెడ్డి, పీఆర్‌వోగా పీ ఎల్లగౌడ్, కార్యనిర్వహణ కార్యదర్శులుగా వినయ్‌కుమార్, అనంత్, కుమారస్వామి, ప్రచార కార్యదర్శిగా గడ్డం కుమారస్వామి, సాంస్కృతిక కార్యదర్శులుగా తుమ్మటి వెంకట్, మన్నెచంద్రయ్య, వైద్యశిబిరాల కార్యనిర్వహణ కార్యదర్శిగా ప్రతాపగిరి ప్రసాద్, క్రీడల కార్యదర్శిగా భారతి ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా లక్ష్మీనారాయణ, వీర్‌సింగ్, దామోదర్‌రెడ్డి, వీరస్వామి, జంపయ్య, కుమార్, ప్రభాకర్‌గుప్తా, మధుసూదన్, రాజమౌళి, మాధవి, దశరథం, రాజేందర్, సుదర్శన్‌గౌడ్, కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జంగా గోపాల్‌రెడ్డి వ్యవహరించారు.

విద్యాభివృద్ధికి వర్క్‌షాపుల తోడ్పాటు

హన్మకొండ,నమస్తేతెలంగాణ: జాతీయస్థాయి వర్క్‌షాప్‌లు విద్యాభివృద్ధికి తోడ్పాటునిస్తాయని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పురుషోత్తం అన్నారు. కేయూ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండురోజుల జాతీయస్థాయి వర్క్‌షాప్ ముగింపు సమావేశానికి రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వర్క్‌షాప్‌లతో అధ్యాపకులు తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ప్రమీలాదేవి, కోఆర్డినేటర్ రమేశ్, విభాగాధిపతి డా.రమ, మంజుల, వేణుగోపాల్‌రెడ్డి, నీలిమ, వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేయూ రిజిస్ట్రార్ పురుషోత్తం



మాట్లాడుతున్న రిజిస్ట్రార్ పురుషోత్తం



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

క్రీడోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

హన్మకొండ,నమస్తేతెలంగాణ: కేయూ ఇంజినీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నిర్వహించే ఇంజినీర్స్ డేను పురస్కరించుకొని నైపుణ్యం పేరున నిర్వహించే క్రీడోత్సవాల వాల్‌పోస్టర్‌ను కేయూ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేయూ అధ్యక్షుడు మాచర్ల రాంబాబు, ఫిజికల్ డైరెక్టర్లు శ్రీధర్, ప్రొ. ఫయీమ్, ఈర్ల రాకేశ్, బాలరాజు, సృజన్, గణేశ్, శంకర్, సుమన్, నరేందర్, భానుప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ సీట్లు పెంచాలని వినతి

హన్మకొండ,నమస్తేతెలంగాణ: కేయూ బయో టెక్నాలజీ విభాగంలో పీహెచ్‌డీ సీట్లు పెంచాలని కేయూ రిసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ నాయకుడు తీగల ప్రేమ్‌సుందర్ ఆధ్వర్యంలో విభాగాధిపతికి వినతిపత్రాన్ని అందజేశారు. పీహెచ్‌డీకి జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఎన్ని సీట్లు ఉన్నాయో తెలియ చేయలేదని, కేవలం రెండు సీట్లు మాత్రమే భర్తీ చేస్తామనటం సబబుకాదని కుర్సా నాయకులు అన్నారు. పీహెచ్‌డీ సీట్లను పెంచకుంటే ఆందోళనలు చేపడతామని వినతిపత్రంలో పేర్కొన్నారు.

రైల్వే అభివృద్ధికి ప్రతిఒక్కరూ పాటుపడాలి



ప్యాకెట్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న సంఘ్ నాయకులు

మడికొండ: రైల్వే అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని రైల్వే డివిజనల్ సెక్రటరీ దాసరి భుజంగరావు పిలుపునిచ్చారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్యాలయంలో శనివారం సీడబ్ల్యూసీ మెంబర్ ఐఎస్‌ఆర్ మూర్తి అధ్యతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగుల అపరిష్కృతమైన సమస్యలపై సంఘ్ కార్యకర్తలు కేంద్ర, డివిజనల్ నాయకులు ఎళ్లవేలలా అలుపెరుగని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర ప్యాకెట్ డైరీని ఆవిష్కరించారు. అనంతరం పదవీ విరమణ చేస్తున్న ఇంజినీరింగ్ బ్రాంచ్ చైర్మన్ రామస్వామిని సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌వోడీఎస్ సెక్రటరీ అగ్గి రవీందర్, జీఆర్‌ఎస్ సెక్రటరీ చింత మురళి, డీఎల్‌ఎస్ సెక్రటరీ మంచు సాంబయ్య, టెక్నికల్ సెక్రటరీ కరుణాకర్‌రెడ్డి, ఈఎల్‌ఎస్ సెక్రటరీ రాజ్‌కుమార్, ఇంజినీరింగ్ సెక్రటరీ ప్రసాదరావు, జయరాజ్ పాల్గొన్నారు.



లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న ఉద్యోగులు

కేయూ ఏఆర్‌కు సన్మానం

హన్మకొండ,నమస్తేతెలంగాణ: కేయూ హాస్టల్ విభాగం అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం లక్ష్మారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హాస్టల్స్ డైరెక్టర్ డా.ఇస్తారి, సిబ్బంది శ్రీనివాస్, సదాశివ్, ప్రభాకర్, విద్యాసాగర్, వెంకట్రాజం, కరుణాకర్‌రెడ్డి, మొగిళి, రవి, రాజు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

5, 6, 7 తేదీల్లో క్రీడాపోటీలు

సిద్ధార్థనగర్: అమెరికన్ ప్రొగ్రేసివ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండలోని జేఎన్‌ఎస్ స్టేడియంలో జనవరి 5, 6, 7 తేదీల్లో ముగ్గు లు, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్న ట్లు ఆ సంస్థ చైర్మన్ ప్రసాద్‌గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 9848831131 నంబర్‌కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీఎస్పీ రవికుమార్, వాలీబాల్ అసోసియేషన్ గజ్జేల రమేశ్ రానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మాధవరావు, రాజనాల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ భావంతో సేవ చేయాలి

మడికొండ: నిస్వార్థ భావంతో సేవ చేయాలని జేఎన్టీయూహెచ్ ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సమ్మూలాల్ సూచించారు. కాజీపేట శివారులోని తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఎన్‌ఎస్‌ఎస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ము ఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువత సేవాదృక్పథాన్ని కలిగి ఉండాలని సూచించారు. జేఎన్‌టీయూహెచ్‌లో ఎన్‌ఎస్‌ఎస్‌ను పాఠ్యాంశంగా చేర్చినట్లు తెలిపారు. సదస్సులో కళాశాల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్లు తాళ్ల వంశీ, తాళ్ల చైతన్య, ప్రిన్సిపాల్ కిరణ్మయి, డీన్ డాక్టర్ వెంకటనారాయణ, ప్రోగ్రాం అధికారి రవీందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సమ్మూలాల్

2న వివాహ పరిచయ వేదిక

సిద్ధార్థనగర్: నాయీబ్రాహ్మణ యువతీయువకులకు సాయిబ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక ఆధ్వర్యంలో జనవరి2న వరంగల్‌లోని వెంకటేశ్వర గార్డెన్‌లో వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సెలూన్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగవెల్లి సురేష్‌కుమార్ తెలిపారు. ఔత్సాహికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నాగరాజు, ప్రభాకర్, శ్రీనివాస్, శివాజీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల సంఘాల విలీనం

సిద్ధార్థనగర్: రాష్ట్రంలోని మూడు దూదేకుల సంఘాలు విలీనమైనట్లు దూదేకులు సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫకీల్ సాహెబ్ అన్నారు. శనివారం హన్మకొండ బాలసముద్రంలోని సాయినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దూదేకుల ఫెడరేషన్‌కు ఏర్పాటు చేసి రూ. 500కోట్లలను కేటాయించాలి అన్నారు. జస్టిస్ దాల్య సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టు ఆధారంగా బీసీ-బీ నుంచి బీసీ-ఈ లోకి మార్చాలని కోరారు. అనంతరం ఆయనను సన్మానించారు. సమావేశం లో సంఘ నాయకులు నూర్‌బాషా, షేక్ జానీబాయ్, ఇమామ్, తాజొద్దీన్, అన్వర్‌పాషా, అజీజ్, రఫీ, మహమ్మద్ షఫీయోద్దిన్, ఫిలోజ్, ఇజాజ్, అనిల్ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

హమారా వరంగల్
ntnews.com ntwarangal.com

ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత


లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

భీమారం, డిసెంబర్30: రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు గడపగడపకు అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. 54, 55, 58 డివిజన్లల్లో శనివారం పెగడపల్లి, కోమటిపల్లి, భీమారం, చింతగట్టుల్లో ఎమ్మెల్యే అరూరి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పెగడపల్లిలో ఎమ్మెల్యే మాట్లాడారు. హసన్పర్తి మండలంలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.28 లక్షల విలువ జేసే 48 చెక్కులను అందచేశమని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధితోనే బంగారు తెలంగాణ వస్తుందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బానోతు కల్పన, 55, 57డివిజన్ల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిల్లా ఉదయ్కుమార్రెడ్డి, చల్లా వెంకటేశ్వర్రెడ్డి, మేరుగు రాజేశ్ గౌడ్, హసన్పర్తి మండల అధ్యక్షుడు జక్కు రమేశ్గౌడ్, నాయకులు మల్లేశం, రమేశ్యాదవ్, కుమార్యాదవ్, రాజ్కుమార్, విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు హెడ్కానిస్టేబుళ్లకు ఏఎస్సైగా ప్రమోషన్

భీమారం: కాకతీయ యూనివర్సిటీ పోలీస్స్టేషన్లో హెడ్ కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న జనార్దన్, భీమ్రెడ్డి ఏఎస్సైలుగా పదోన్నతి పొందారు. వీరు కేయూ స్టేషన్లోనే విధుల నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కేయూ ఇన్స్పెక్టర్ సతీశ్బాబు జనార్దన్, భీమ్రెడ్డిని స్టేషన్లో అభినందించారు.

కేయూలో 24మంది బోధనేతర ఉద్యోగులకు పదోన్నతులు

హన్మకొండ,నమస్తేతెలంగాణ: కాకతీయ యూనివర్సిటీలో 24 మంది బోధనేతర ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే పురుషోత్తం శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కేయూలో బోధనేతర ఉద్యోగ సంఘాలు పదోన్నతులు, సమస్యల పరిష్కారానికి ఆందోళనలు చేపట్టగా వారి డిమాండ్ల సాధనలో భాగంగా 24 మంది జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఉత్తర్వులను అందజేశారు. కాగా కేయూలో 12 మందికి సీనియార్టీ, మరో 12 మందికి పరీక్షల ఆధారంగా పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు. పదోన్నతులు పొందిన వారిలో రాము, విశ్వనాథ్రెడ్డి, శేఖర్, ఫరూక్, పద్మావతి, సూర్యకుమారి, రాజేశ్వర్, సుమలత, జోగయ్య, శ్రీనివాస్రావు, సృజన, సుజాత, యాకు, మల్లేశం, శ్రీధర్, కృష్ణవేణి, కిరణ్కుమార్, జగన్, మహర్షి, శీల, నర్సింహామూర్తి, మాధవరాణి, జ్యోతి, సుమన్ ఉన్నారు.

'ఖాతాదారులు ఆందోళన చెందవద్దు'

సుబేదారి: పెరల్స్ కంపనీలో పెట్టుబడి పెట్టిన ఖాతాదారులు ఆందోళన చెందవద్దని పెరల్స్ ఇన్వెస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాతాదారులకు రావాల్సిన చెల్లింపులు జాప్యం వల్ల ఆందోళన పడుతున్నట్లు వారు తెలిపారు. ఎవరు అధైర్యపడవద్దని ప్రకటనలో పేర్కొన్నారు.

'ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి'

సుబేదారి: నగరంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని సార్క్ నేషన్స్ అసోసియేషన్ చైర్మన్ అమరేందర్రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ సుబేదారిలో అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్లపై కళాశాలను నిర్వహించడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని, ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. సమావేశంలో రవీందర్, సుధాకర్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జితేందర్

బాలికల పాఠశాలలో న్యూఇయర్ వేడుకలు

రెడ్డికాలనీ: హన్మకొండ కుమార్పల్లిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు రామా జితేందర్ హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తిరువరంగం ప్రభాకర్, అఖిల, నసీమ్, సరళ, అధ్యాపకులు మంజుల, ఫరీదా, నాగమణి, స్వప్న, మైమునా, దుర్దానా, ప్రశాంత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేయూలో నూతన సంవత్సర వేడుకలు

హన్మకొండ,నమస్తేతెలంగాణ: కేయూ లైబ్రరీ సైన్స్ విభాగంలో విద్యార్థులు, అధ్యాపకులు నూతన సంవత్సర వేడుకలను శనివారం జరుపుకున్నారు. వేడుకల్లో అధ్యాపకులు వీ కృష్ణమాచార్య, కిశోర్కుమార్, వివేక్, విద్యార్థులు ఉమామహేశ్వర్, సంపత్, వసంత, విజయ, జరీనా, ఫరీదా, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

హన్మకొండ,నమస్తేతెలంగాణ: కేయూ పరిధిలోని దూరవిద్య కేంద్రం ఉద్యోగులు రూపొందించిన క్యాలెండర్ను సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వేమన, సుదయ్య, రవి, షకీల్, ప్రవీణ్, గౌస్, రమేశ్, రవి, డీ శ్రీనివాస్, స్వరూప పాల్గొన్నారు.

ముగిసిన సోషల్ ఆడిట్

త్వరలో ప్రభుత్వానికి నివేదిక

అర్బన్ కలెక్టరేట్: అంగన్వాడీ సెంటర్లలో నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్ ముగిసింది. ఐసీడీఎస్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 10న ప్రారంభించిన సోషల్ ఆడిట్ (ఇంటింటా సర్వే) కార్యక్రమాన్ని జిల్లా పరిధిలోని భీమదేవరపల్లి, హన్మకొండ అర్బన్, వరంగల్ అర్బన్ ప్రాజెక్టుల పరిధిలో ఎంపిక చేసిన 54 అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. సాట్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సోషల్ ఆడిట్లో అనేక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సర్వే నిర్వాహకులు తెలిపారు. భీమదేవరపల్లిలో మొత్తం 232 అంగన్వాడీ కేంద్రాలుండగా అందులో 13 సెంటర్లలో సోషల్ ఆడిట్ నిర్వహించి ఇంటింటా సర్వే చేశారు. అదే విధంగా హన్మకొండ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో 271అంగన్వాడీ కేంద్రాలుండగా 14 సెంటర్లలో, వరంగల్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో 296 అంగన్వాడీ సెంటర్లు ఉండగా 27 కేంద్రాల పరిధిలో సోషల్ ఆడిట్ నిర్వహించి సర్వే చేపట్టారు. అయితే గత సంవత్సరం ఉమ్మడి జిల్లా పరిధిలో జరిగిన సోషల్ ఆడిట్ సందర్భంగా పలువురు అంగన్వాడీ టీచర్లపై చర్యలు తీసుకోవడంతో పాటు డబ్బులు రికవరీ చేసిన సందర్భాలు ఉన్న నేపథ్యంలో ఈ సారి ఎవరి నెత్తిమీదికి వస్తుందని కొందరు అంగన్వాడీ టీచర్లు ఆనడం గమనార్హం. ఈ సోషల్ ఆడిట్ సర్వేపై శనివారం హన్మకొండలోని ఐసీడీఎస్ జిల్లా కార్యాలయంలో మూడు ప్రాజెక్టుల సీడీపీవోలు, సూపర్వైజర్లతో సమీక్షించి పలు అంశాలపై చర్చించినట్లు సంక్షేమాధికారి శైలజకుమారి తెలిపారు.


సమీక్షలో పాల్గొన్న అధికారులు


వినతిపత్రం ఇస్తున్న జ్వాల నాయకులు

కలెక్టర్ను కలిసిన జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ నాయకులు

అర్బన్ కలెక్టరేట్: కలెక్టర్ ఆమ్రపాలిని జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ నాయకులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు. పట్టాదార్పాస్ పుస్తకం జారీలో అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలపై విచారణ జరిపి కారకులైన పర్వతగిరి తహసీల్దార్ను సస్పెండ్ చేయడం హర్షనీయం అని వినతిపత్రంలో పేర్కొన్నారు. కలెక్టర్ను కలిసిన వారిలో లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర ముఖ్య సలహాదారుడు పర్చా కోదండరామారావు, జ్వాల అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్, ఉపాధ్యక్షుడు బుర్ర కృష్ణమూర్తి, కోశాధికారి కోతి రాజ్కుమార్, సభ్యులు రుక్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత అధికారుల సమస్యలపై స్పందిస్తా

సీపీ సుధీర్బాబు


క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న సుధీర్బాబు

నయీంనగర్: విశ్రాంత పోలీస్ అధికారుల సమస్యలపై తక్షణమే స్పందిస్తానని సీపీ సుధీర్బాబు హామీ ఇచ్చారు. విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్ను శనివారం సీపీ ఆవిష్కరించారు. సంఘం సూచనల మేరకు సంఘం శాశ్వత భవనం విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. కార్యక్రమంలో డీసీపీలు వెంకట్రెడ్డి, వెంకటేశ్వర్లు, అదనపు డీసీపీ పూజ, సంఘం సభ్యులు వీరగోవిందు, సారంగపాణి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ


నయీంనగర్: లష్కర్బజార్లోని వీధిబాలల వసతిగృహంలోని విద్యార్థులకు సర్వోదయ మిత్రమండలి ఆధ్వర్యంలో 100 దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్వోదయ మిత్రమండలి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దాస్యం అభినవ్భాస్కర్ మాట్లాడుతూ.. వసతిగృహ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కేడల పద్మ, వీధి బాలల వసతి గృహం స్పెషల్ ఆఫీసర్ అర్చన, సిబ్బంది రజిత, మున్నా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

నయీంనగర్: 44వ డివిజన్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొలను సంతోష్రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్, రావుల కిషన్, దొంతుల వాసుదేవరెడ్డి, శనిగరం విజయ్కుమార్, కురిమిళ్ల సదానందం, గురుమూర్తి శివకుమార్, సంగని జగదీశ్వర్, మండల సురేశ్, పెద్ది మహేందర్రెడ్డి, పుప్పాల రాజేందర్, కనుకుంట్ల రంజిత్, బోడ విజయ్, పులాల రవీందర్రెడ్డి, గుండమీది శ్రీనివాస్, సారంగపాణి, వెంకట్రావ్, వంశీరెడ్డి, మునిగల పద్మ, నిఖిల్ ఠాకూర్ పాల్గొన్నారు.

పెద్దనోట్ల రద్దు భారీ కుంభకోణం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



మాట్లాడుతున్న వీరభద్రం

సిద్ధార్థనగర్: పెద్దనోట్ల రద్దు భారీ కుంభకోణం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం హన్మకొండలోని కొప్పుల ఎల్లయ్యనగర్లో 19వ మహసభల సందర్భంగా హన్మకొండ చౌరస్తాలో నిర్వహించిన ర్యాలీని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమ్మినేని హాజరై మాట్లాడారు. ర్యాలీలో నాయకులు వెంకట్రెడ్డి, రాగుల రమేశ్, వాసుదేవరెడ్డి, చుక్కయ్య, ప్రభాకర్రెడ్డి, రత్నమాల, ఉప్పల య్య, కుమారస్వామి, వీరన్న, వెంకట్, నాగేశ్వర్రావు, బాబు, మహబూబ్పాషా పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్ల డే

హన్మకొండ,నమస్తేతెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. హన్మకొండ సుబేదారిలోని ఆవోపా భవన్లో పెన్షనర్లను సన్మానించారు. కార్య క్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అకౌంట్ వరంగల్, ఎస్బీఐ జనరల్ మేనేజర్ వీఎస్ మహేశ్, అధ్యక్షుడు కుందూరు గోపాల్రెడ్డి, స్వామి, పాకనాటి మోహన్రెడ్డి, యాకయ్య, రాజలింగం, ఖాజా నయీమొద్దీన్, వెంకటనారాయణ, సత్యనారాయణ, రాజశేఖరం, రాజయ్య, విద్యాసాగర్, రాంరెడ్డి, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాసరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

SERVICES

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-187266

WATER LEAKAGE

★అంజని వాటర్ ప్రూఫింగ్. బాత్‌రూమ్స్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్స్, రూఫ్స్, స్లాబ్స్,ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం।। గ్యారెంటీతో చేయబడును. Ph: 8074400114
NT-192193

సాయి సేవాట్రస్టు

★వడ్డేపల్లిలోని సాయి సేవాట్రస్టు నందు వృద్ధాప్యములో స్వయముగా తమ పనులు తాము చేసుకోలేక మంచముకే పరిమితమైన వారికి నూతనంగా అన్ని వసతులలో అనుభవజ్ఞులైన నర్సుల పర్యవేక్షణలో గదులు కలవు. సెల్: 9705163663, 9959178832.
NTW-187136

పేపర్ ప్లేట్ మిషన్స్ అమ్మబడును

★ప్రముఖ కంపెనీ చేయించబడిన పేపర్ ప్లేట్స్ మిషన్స్ బఫేట్ మరియు సిట్టింగ్ ప్లేట్స్ తయారు చేసే మిషన్స్ అమ్మబడును మరియు సర్వీస్, 1 year Warranty కలదు. Cont: 9985188057, 0870-2972555
NTW-000

SERVICES

★తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము, తయారీ సరుకు మేము కొంటాము. Ph: 8978517836/ 40021822
NT-189822

OLD AGE HOME

★శ్రీ క్రిష్ణ ఓల్డ్‌ఏజ్ హోం నందు వృద్ధుల సేవ చేయుటకు స్త్రీ/పు।।లు కావలెను. మంచి జీతం + ఉచిత వసతి + భోజనం. సంప్రదించగలరు Hydలో. Ph: 9666888934/ 9666888932
NT-194982

WANTED

jobs Apply Now!

★KCR Jana Chitfund Pvt. Limited, Hyderabad మా కొత్త బ్రాంచ్‌లు మెయింటెన్ చేయడానికి బ్రాంచ్ మేనేజర్లు, చిట్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావాలి. Ph: 9000919675.
NT-195426

★Wanted District wise Commission Agents to promote Surgical Disposables and Diaper and hand rubs. Viva Medicals. Ph:8977561234.
NT-195119

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ।।వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో।। ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822.
NT-189820


కావలెను

★తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న 'పవర్' తెలుగు దినపత్రికకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ స్టాఫర్లు, మండలాల వారిగా విలేకరులు కావలెను. సెల్: 9666889333.
NTW-000

మార్కెటింగ్ సిబ్బంది కావలెను

★Hyd కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్ మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wifes, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం స్వయంగా సంప్రదించండి. Ph: 9182642250. www.dipalisuperstores.com.
NT-194056

REAL ESTATE



PLOT FOR SALE

★North Facing Open Plot 437-44 Sq. yards 6000/- Rate, Janperlu, Adarsh Nagar, Mandal Geesugonda, Wgl. Railway Station to 5 kms. Cell: 9949674619.
NTW-182934

★పరకాల బస్టాండ్‌కు ప్రక్కన 2 అంతస్తుల ఇల్లు కట్టుటకు గల ప్లాను, పర్మిషన్ మ్యాపు గల 167 చ।। గజాల ప్లాటు అమ్మకము. సంప్ర।। 9948078643, 9948078627.
NTW-000

★HNK గోపాలపురం, కనకదుర్గ కలనీ 100 గజాల ఇళ్ళు, N/F కోమటిపల్లి చెరువు కింద 5 గుంటల వ్యవసాయ భూమి అమ్మబడును. సెల్: 9949013412, 9182693193.
NTW-187451

★"ప్రత్యేక ఆఫర్" క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా కేవలం రూ।। 1 లక్షా 50 వేలకే యాదాద్రి టెంపుల్‌కు అతి చేరువులో ప్లాట్లు కలవు. ఆ ఆఫర్ నెల రోజులు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9390189907.
NT-195427

★వరంగల్ సాక్షి ప్రెస్‌కు Oppలో 250గ।। వెస్ట్‌ఫేస్ ఓపెన్ ప్లాట్ 33' రోడ్ ఆనుకొని హైవేకు 2nd బిట్టు అమ్మబడును. డైరెక్ట్ సంప్ర।। నో బ్రోకర్స్. Ph: 9985333398
NT-195310

★వరంగల్ హైవే ఫేసింగ్ LP No.96/2016 గేటెడ్ లేఅవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు. సంప్ర: 7702113618
NT-195442

FLAT FOR SALE

★Excise Colony Adj Bhavani Nagar 2&3 B/R Deluxe Flats for sales peacefull Locality Vitrified Tiles Smooth Finished Walls Teak Wood Doors UPVC Windows Intercom Facility No Common Walls GWMC Approved projects 100% Vaasthu Work in Progress Loans Can be Arranged. Cell: 9848045527
NTW-717

WANTED

యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరికి అతి చేరువలో Z.P రోడ్డు కు ఆనుకోని ఉన్న D.T.C.P వెంచర్‌ను మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన (Mrkg) Agencices కావలెను. సంప్ర।। 94915 52727, 99499 00928

ప్లాట్లు కొనబడును

★జనచైతన్య, పెద్దంబరుపేట, కొహెడ, AK నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, పసుమాముల, తారామతిపేట, హైదరాబాద్ చుట్టు పక్కల ప్లాట్లు కొనబడును. Ph : 9247446108(BN RAO).
NT-195406

BUILDING FOR SALE

★375 Sq. yards G+2 (2058X3 Sft.) Kothur Transformer to KUC Road 40 "x15" Roads N/Facing for Sale. Cont: 9885053560
NTW-187299

క్రశీపాయింట్ లీజ్/సేల్

★HNK గోపాలపురం మెయిన్ రోడ్ గ్రామీణ బ్యాంక్ ప్రక్కన గల మంజునాథ క్రశీపాయింట్ లీజ్/సేల్‌కి ఇవ్వబడును. సెల్: 9949013412, 9182693193
NTW-187452

EDUCATION



DIRECT FINAL YEAR

★Spot admissions Exams in March Degree / P.G. / Diploma అగ్రి / మైనింగ్ / B.Tech (All) M.Tech/MBA / D.Ed. /B.Ped/M.Phil/Ph.D పూర్తి UGC-Valid for all govt. jobs & Pvt. Cell: 9959068816, 9494622053. WGL.
NTW-187502

DISTANCE EDUCATION

★Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. 9030577221, 9392919190.
KMM-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఉపఎన్నిక నామినేషన్లు ఓకే..

నేడు ఉప సంహారణకు తుది గడువు



నామినేషన్లను పరిశీలిస్తున్న ఆర్వో కరుణాకర్

వరంగల్, నమస్తేతెలంగాణ: గ్రేటర్ పరిధిలోని 44వ డివిజన్ ఉప ఎన్నికలో భాగంగా దాఖలైన నామినేషన్లను శనివారం పరిశీలించారు. బీజేపీ, టీఆర్ఎస్, స్వతంత్ర్య అభ్యర్థుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి కరుణాకర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులతోపాటు నలుగురు స్వతంత్ర్య అభ్యర్థులుగా పది సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఈ ఆరుగురు అభ్యర్థులు దాఖలు చేసిన పది సెట్ల నామినేషన్లు నిబంధనల ప్రకారం సక్రమంగా ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి కరుణాకర్ ప్రకటించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్, సూపరింటెండెంట్ ప్రసన్నరాణి, జూనియర్ అసిస్టెంట్ సంధ్యతోపాటు బీజేపీ పక్షాన రావు అమరేందర్‌రెడ్డి, ఏనుగు రాకేశ్‌రెడ్డి, నిషాంత్, టీఆర్ఎస్ నుంచి కేవీ రంగారెడ్డి, పిన్నోజు సమ్మయ్య, ఇండిపెండెంట్ అభ్యర్థులు బంక రాకేశ్‌యాదవ్, సముద్రాల రంజిత్ హాజరయ్యారు.

నేడు తుది గడువు

నామినేషన్ల ఉప సంహారణకు ఆదివారం తుది గడువుగా రిటర్నింగ్ అధికారి కరుణాకర్‌ప్రకటించారు. ఉదయం 10గంటల నుంచి 3గంటల వరకు ఉప సంహారణకు గడువు ఉంటుందని తెలిపారు. అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.



సాధువుతో నృత్యం చేస్తున్న ఆలయ అర్చకులు, రుద్రాభిషేకం చేస్తున్న నాగసాధువులు

సిద్ధేశ్వర ఆలయాన్ని సందర్శించిన నాగ సాధువులు

సిద్ధేశ్వరుడికి రుద్రాభిషేకం

సిద్ధార్థనగర్, డిసెంబర్ 30: హన్మకొండ పద్మాక్షి కాలనీలోని సిద్ధేశ్వర ఆలయాన్ని శనివారం ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లకు చెందిన నాగ సాధువులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు సిద్ధేశ్వరుడికి రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు సురేశ్‌కుమార్, మధుకుమార్, రవికుమార్ స్వా గతం పలికారు. కాగా నాగసాధువులను భక్తులు ఆసక్తిగా గమనించారు.

వరంగల్ డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ మేనేజర్ బదిలీ

కరీమాబాద్, డిసెంబర్ 30: వరంగల్ డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయ మేనేజర్ జనార్దన్‌రావు బదిలీ అయ్యారు. అంతర్ రాష్ట్ర బదిలీల్లో భాగంగా విజయవాడ డీసీటీవోకు ఆయన బదిలీపై వెళ్లారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం అక్కడ రిపోర్ట్ చేశాడు. నూతన మేనేజర్‌గా గోపాల్‌రావు ఇక్కడకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. డివిజన్‌లోని సర్కిల్ అధికారులకు మేనేజర్‌గా బాధ్యతలు ఇచ్చే అవకాశం కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

You think you're smart ?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

JUNIOR INTER ENGLISH

GRAMMAR

Correction of sentences

1) One should look after her parents.
2) You have to agree for my proposals,
3) Children below six are prohibited to enter the hall,
4) Each of them were given a gift,
5) I am forty years.
6) They asked me what was my name
7) Your information's are wrong.
8) He has bought expensive furniture's.
9) Children should learn the alphabets with joy.
10) He has deep knowledge's of various fields.
11) The sceneries of Darjeeling are very beautiful.
12) One of my classmates are a doctor.
13) Neither of the girls are absent.
14) North Indians take rotis for the lunch.
15) Every men are responsible for this situation.
16) Neither Parimala nor Nethajiare interested in politics.
17) She is more shorter than her brother.
18) As there are only few students, I can interact with them easily.
19) Everest is the most highest of all the mountains in the world.
20) My all friends are very active.
21) Gandhi is more truthful than any political leader.
22) Eat at least an fruit daily.
23) Suma is an popular anchor.
24) I wait for a hour.
25) Bring five dozens oranges and distribute them to the students.
26) Sun rises in east.
27) When he was trying to explain the problem, his friend disturbs him.
28) They are staying in the same flat for the last many years.
29) How long are you waiting here?
30) He is interested to do a job.
31) They have moved to the new house last week.
32) I am too happy to meet you.
33) The tiffin is very hot to eat.
34) He walks very fastly.
35) We don't hardly believe it.
36) They don't do anything careful.
37) Raghu is my older brother
38) The tiffin is very hot to eat.
39) The police has caught the smugglers.
40) You have to agree for my proposals.
41) Children below six are prohibited to enter the hall.
42) Unity is important between people.
43) The property was divided between the four brothers.
44) I prefer fruits than sweets.
45) He is afraid with darkness.
46) We should not feel superior than others.
47) Either/you must take up a job or start a business.
48) Neither she drinks tea nor coffee.
49) Urban life is as busy like a machine.
50) They asked me that where SBI was.
51) They asked me what was my name.
52) Unless you don't concentrate, you don't understand anything.
53) Each of them were given a gift.
54) This article is made with cotton.
55) The doctor advised him that not to eat oily food.
56) We look forward to meet the minister.
57) Measles are a dangerous disease.
58) Both my Brother-in-laws are working in the USA.
59) Husband and wife should love one another.
60) Keep your surrounding clean.
61) Mouses have spoiled the crop.
62) When I returned back home, I was hungry and tired.
63) I know them for the last many years.
64) The collector discussed about the problems of the villagers.
65) He is not remembering numbers.
66) You have to agree for my proposals.
67) Why does she hate classical music?
68) Students had better to ask questions in the class room.
69) My friends made me to stay there.
70) It is raining since yesterday.
72) Some students come lately to college every day.
73) I reached there before two hours.
74) If cleanliness will be maintained, we will be healthy.
75) We had seen them two weeks ago.
76) The water has overflown the bank in many places.
77) He has hanged his coat to a nail.
78) All banks are kept open from 10.30 am and 4 pm.
79) If she is felicitated, she would have felt happy.
80) He is not an expert in grammar, isn't it?
81) We saw him to do the work.

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



Missing letters :

1) Va.....ey	2) Sold.....rs
3) Mo.....er	4) Va.....ey
5) Dec.....ving	6) Mano.....vres
7) Cu.....ing	8) Ru.....ish
9) Be.....ar	10) Char.....t
11) Sca.....ered	12) Gla.....e
13) Rec.....ve	14) En.....gh
15) Car.....r	16) No.....algia
17) Mi.....le	18) O.....ur
19) S.....edule	20) Ind.....d
21) Su.....ess	22) Ach.....ve
23) Anc.....nt	24) Tra.....ic
25) B.....uty	26) Lau.....ter
27) N.....ghbour	28) Hu.....y
29) R.....sonable	30) Emi.....ions
31) Spr.....d	32) Br.....thing
33) W.....ght	34) Mosq.....
35) W.....pons	36) Su.....enly
37) Fr.....nd	38) Fu.....iture
39) N.....ther	40) Br.....f
41) Sh.....ld	42) Cr.....d
43) Th.....f	44) Gr.....f
45) L.....sure	46) C.....ling
47) S.....ze	48) L.....rels
49) A.....ommodation	
50) Th.....der	51) Sy.....able
52) Vill.....n	53) T.....cher
54) Sl.....pless	55) O.....ur
56) Enc.....rage	57) W.....nded
58) Mi.....le	59) D.....th
60) Rigor.....s	61) T.....tion
62) Ro.....ery	63) Tr.....d

key

Correction of Sentences

1. One should look after one's parents
2. You have to agree to my proposals
3. Children below six are prohibited form/against enter the hall
4. Each of them was given a gift
5. I am forty years old
6. They asked me what my name was
7. your information was wrong
8. He has bought expensive furniture
9. Children should learn the alphabet with joy
10. He has deep knowledge of various fields
11. The scenery of Darjeeling is very beautiful
12. one of my classmates is a doctor
13. Neither of the girls is absent
14. North Indians take rotis for lunch
15. Every man is responsible for this situation
16. Neither parimala nor Nethaji is interested in Politics
17. she is shorter than her brother
18. As there are only a few/fewer students, I can interact with them easily
19. Everest is the highest of all the mountains in the world
20. All my friends are very active
21. Gandhi is more truthful than any other political leader
22. Eat at least a fruit daily
23. Suma is popular anchor
24. I wait for all hour
25. Bring five dozen oranges and distribute them to the students
26. The sun rises in the east
27. When he was trying to explain the problem his friend disturbed him
28. They have been staying in the same flat for the last many years
29. Have you been waiting here
30. He is interested in doing a job
31. They moved the new house last week
32. I am very happy to meet you
33. The tiffin is too hot to eat
34. He walks very fast
35. We hardly don't believe it
36. They don't do anything carefully
37. Raghu is my elder brother
38. The tiffin is too hot to eat
39. The police have caught the smugglers
40. you have to agree to my proposals
41. Children below six are prohibited from/against enter the hall
42. Unity is important among people
43. The property was divided among the four brothers
44. I prefer fruits to sweets
45. He is afraid of darkness
46. we should not feel superior to others
47. You must take up either a job or start a business
48. She drinks neither tea nor coffee
49. Urban life is as bury as a machine
50. They asked me where SBI was
51. They asked me what my name was
52. Unless you concentrate, you can't understand anything
53. Each of them was given a gift
54. This article is made of cotton
55. The doctor advised him not to eat oily food
56. We look forward meeting the minister
57. Measles is a dangerous disease
58. Both my brother-in-law are working in the USA
59. Husband and wife should love each other
60. Keep your surroundings clean
61. Mice have spoiled the crop
62. When I returned home, I was hungry and tired
63. I knew/have known them for the last many years
64. The collector discussed the problems of the villagers.
65. He does not remember numbers
66. You have to agree to my proposals
67. Why did she hate classical music
68. Students had better ask questions in the classroom
69. My friends made me stay there
70. It has been raining since yesterday
71. ....
72. Some students come late to college every day
73. I reached there after two hours
74. If cleanliness is maintained, We will be healthy
75. We saw them two weeks ago
76. The water has overflown form the bank in many places
77. He has hung his coat to a nail
78. All banks are kept open form 10.30 am to 4 pm
79. If she had felicitated, she would have felt happy
80. He is not an expert in grammar, Is he?
81. We saw him do the work.

MISSING LETTERS

1.Valley	2. Soldiers
3. Mooter	4. Valley
5. Deceiving	6. Manoeuvres
7. Cunning	8. Rubbish
9. Beggar	10. Chariot
11.Scattered	12. ----
13. Receive	14. Enough
15. Career	16. Nostalgia
17. Middle	18.Occur
19. Schedule	20. Indeed
21. Success	22. Achieve
23. Ancient	24. Traffic
25. Beauty	26. Laughter
27. Neighbour	28. Hurry
29. Reasonable	30. Emissions
31.Spread	32. Breathing
33.Weight	34. Mosque
35.Weapons	36. Suddenly
37.Friend	38. Furniture
39.Neither	40. Brief
41.Should	42. Crowd
43.Thief	44. Grief
45.Leisure	46. Cooling
47.Seize	48. Laurels
49.Accommodation	50. Thunder
51.Syllable	52. Villain
53.Teacher	54.Sleepless
55.Occur	56. Encourage
57.Wounded	58. Middle
59.Death	60. Rigorous
61.Tuition	62. Robbery
63.Trend	



కేసీఆర్ కిట్లతో ప్రభుత్వ ఆస్పత్రిలో బాలింతలు

- జిల్లాకు కలిసొచ్చిన 2017వ సంవత్సరం
- నగరానికి వడ్డాణంగా ఔటర్ రింగ్ రోడ్డు
- ఫాతిమా బ్రిడ్జికి సమాంతరంగా బ్రిడ్జి నిర్మాణం
- శంకుస్థాపన చేసిన సీఎం కేసీఆర్
- రూ.50 కోట్లతో కంట్రోల్ కమాండ్ యూనిట్
- వరంగల్‌కు స్కోచ్ అవార్డు
- కేసీఆర్ కిట్లతో ప్రభుత్వాస్పత్రుల్లో పెరిగిన సాధారణ ప్రసవాలు
- భూ తగాదాల పరిష్కారానికి రికార్డుల ప్రక్షాళన

కాలం ఎప్పుడూ కరిగిపోయేదే. కదిలిపోయేదే.. ఆ క్రమంలో కొన్ని మెరుపులు. కొన్ని మరకలు కొంత వెలితి. మరెంతో వెలుగు. పగలూ.. రేయీ కలిస్తేనే రోజుగా లెక్క కట్టినట్టే చీకటి ఉంటేనే వెలుతురుకు విలువే కాదు. మెరుపూ ఎక్కువే. కాల ప్రవాహంలో మన ముందు మరో క్యాలెండర్ మరికొద్ది గంటల్లో నెమ్మదిగా జారిపోబోతోంది. పోతూపోతూ ఇదిగో నా ప్రయాణంలో మీ డైరీని ఒక్కసారి తిప్పేయండని గుర్తుచేస్తోంది. 2017 తొలి గడియల నుంచి ఈ ఏడాది ముగిసే వరకు కాలగమనంలో వరంగల్ అర్బన్ జిల్లాలో మెరుపులు, మరకలు ఇవి..

కొన్ని మరకలు అనేక మెరుపులు..!



(వరంగల్, నమస్తే తెలంగాణ/రెడ్డికాలనీ)

కాళ్లకు ప్రగతి చక్రాలు కట్టుకుని పరుగులు తీస్తున్న సర్కారు సంకల్పానికి కేసీఆర్ ఆశించిన వికాస దర్శనానికి ప్రతీసారి ఓరుగల్లుది వినూత్న ప్రస్థానమే. ఓరుగల్లు మొదటి నుంచి సభల జిల్లా.. సమర ఖిల్లాగా పేరున్నట్లుగానే 2017 కూడా తన స్థానాన్ని సొంతం చేసుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిని వరంగల్ ప్రత్యేకంగా ఆశించడమే కాకుండా అబ్బురపడే సందర్భాలకు అర్బన్ జిల్లా నెలువైంది. పాలనా వికేంద్రీకరణ కొత్త అధ్యయనానికి తెర తీసిన కాలానికి కొలమానంగా నిలిచింది ఈ ఏడాదే. కాలాన్ని సైతం కదిలించే హృదయవిదారక సంఘటనలు, కారు చీకటి ఉదాంతాలు కొన్ని ఓరుగల్లు మది నుంచి ఎంత వద్దన్నా తొలగిపోవు. చెరువులోపడి మృత్యువాతపడ్డ బిడ్డలు కావచ్చు, 33 ఏళ్ల సుదీర్ఘ విప్లవోద్యమ ప్రస్థానం నుంచి తల్లి వద్దకు చేరిన జంపన్న కావచ్చు. పదవిలో ఉండగానే అత్యంత కిరాతకంగా జరిగిన అనిశెట్టి మురళీమనోహర్ హత్య కావచ్చు, అరణ్యగర్భం నుంచి వచ్చిన చాలా కాలానికి ఆత్మహత్యకు పాల్పడిన మాజీ మావోయిస్టు గోపన్న కావచ్చు, ఇటువంటి ఉదంతాలతోపాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఓరుగల్లు కీర్తిపతాకను ఎగురవేసిన ఖ్యాతిగాంచిన గడ్డని మరోసారి స్పష్టమైంది ఇదే సంవత్సరం.

పదవుల పందేరాలు

ఈ ఏడాది ఉద్యమబిడ్డలకు పదవుల పందేరం జరిగింది. మొదటి నుంచి ఉద్యమంలో ఉన్నవారికి సముచితస్థానం దక్కింది. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన గుండు సుధారాణికి జోడు పదవులు లభించాయి. టీఆర్ఎస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్ష పదవితోపాటు రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ పదవీ దక్కింది. బొల్లం సంపత్‌కుమార్‌కు రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ పదవి లభించింది. ఖాదీ, గ్రామోద్యోగ బోర్డు చైర్మన్‌గా యూసఫ్ జావేద్ నియమకమయ్యారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న కేతిరెడ్డి వాసుదేవరెడ్డికి రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్‌గా పదవి దక్కింది. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్‌గా లింగంపల్లి కిషన్‌రావు, గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సంస్థ చైర్మన్‌గా కన్నెబోయిన రాజయ్యయాదవ్ నియామకమయ్యారు.

అవార్డులు.. రివార్డులు

వరంగల్ అర్బన్ జిల్లా 2017 సంవత్సరంలో అంతర్జాతీయ కీర్తిని సంపాదించుకుంది. అనేక అవార్డులు, రివార్డులను సొంతం చేసుకుంది. వరంగల్ మహానగర పాలక సంస్థకు స్వచ్ఛభారత్ మెరిట్ ఆఫ్ ఆర్డర్ కేటగిరిలో అంతర్జాతీయ స్కోచ్ అవార్డు దక్కింది. స్వచ్ఛత వారసత్వ నగరంగా కేంద్ర పర్యాటక శాఖ వరంగల్ కార్పొరేషన్‌కు స్వచ్ఛత అవార్డును ప్రకటించింది. నగర ప్రథమ పౌరుడు నన్నపునేని నరేందర్ దేశప్రథమ పౌరుడైన రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ ఏడాదిలోనే వరంగల్ అర్బన్ జిల్లా మల, మూత్ర విసర్జన రహిత(ఓడీఎఫ్) జిల్లాగా రికార్డు సాధించింది. వరంగల్ నగరంలోని కొత్తవాడ చేనేతకు అంతర్జాతీయ కీర్తి దక్కింది. అమెజాన్ సంస్థ కొత్తవాడ దర్రీకి మార్కెటింగ్ అవకాశం కల్పించింది. దీంతో వరంగల్ అర్బన్ జిల్లా కీర్తి అంతర్జాతీయ మార్కెటింగ్ రంగంలో చోటు దక్కించుకుంది.



ఎంసీఏ సినిమా ప్రీ రిలీజ్ వేడుకల్లో నటీనటులు(ఫైల్)

సభల సంబురం

సభల జిల్లాగా పేరున్న ఓరుగల్లు ఈ ఏడాది భారీ సభలకు వేదికగా నిలిచింది. ఉద్యమ పార్టీ నుంచి నేటి అధికార పార్టీగా మారిన టీఆర్ఎస్ పార్టీ సక్సెస్ సభలు వరంగల్ అర్బన్ జిల్లాలోనే జరిగిన రికార్డు ఉంది. టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏప్రిల్ 27న ప్రగతి నివేదన సభ పేరిట భారీ బహిరంగ సభకు అర్బన్ జిల్లా వేదికగా నిలిచింది. లక్షలాది మంది జనం తరలివచ్చిన ఈ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. వలస పాలకుల పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత స్వరాష్ట్ర పాలనలో జరిగిన అభివృద్ధిని వరంగల్ అర్బన్ జిల్లా నడిబొడ్డు నుంచి ఈ సభ ద్వారా సీఎం కేసీఆర్ ప్రజలకు వివరించారు. వరంగల్ అర్బన్ జిల్లా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న కేటీఆర్ నవంబర్ 18న నిర్వహించిన సభ సైతం అర్బన్ జిల్లా వేదికగా మారింది. రాజకీయ సభలే కాకుండా అధ్యాత్మిక, ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా అనేక సమావేశాలకు, సభలకు జిల్లా వేదికగా మారింది. మహిళా శక్తికి నిదర్శనంగా నిలుస్తున్న ములుకనూరు మహిళా సొసైటీ స్వర్ణోత్సవ సంబురాలకు 2017 వేదికగా నిలిచింది.

రాజకీయ దుమారం

ఈ ఏడాది పలు సంఘటనలు రాజకీయ దుమారానికి దారితీశాయి. కొన్ని పార్టీలు పూర్తిగా ఖాళీ అయ్యాయి. వామపక్ష పార్టీలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. సీనియర్ నేతలు పార్టీలు మారడంతో రాజకీయ కలకలానికి దారి తీసింది. జిల్లాలో దశాబ్ద కాలంగా టీడీపీ జెండా పట్టిన మాజీ ఎమ్మెల్యేలు సీతక్క, వేం నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థంపుచ్చుకోవడం జిల్లాలో రాజకీయ దుమారం రేపింది. వారి బాటే పార్టీ సీనియర్ నేతలు సైతం టీడీపీని వీడడం ఈ ఏడాది వరంగల్ అర్బన్ జిల్లాలో టీడీపీ ఖాళీ అయింది. కరుడుకట్టిన వామపక్ష పార్టీల నాయకులు మూకుమ్మడిగా పార్టీని వీడి టీఆర్ఎస్‌లో చేరడం అర్బన్ జిల్లాలో దాదాపుగా సీపీఎం పార్టీ తుడిచిపెటుకుపోయింది. 2017 సీపీఎం పార్టీకి చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. దీంతోపాటు కాంగ్రెస్ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తిరుమల హాచరీస్ భూముల కబ్జా వ్యవహారం రాజకీయ దుమారాన్ని ఈ ఏడాదిలోనే జరిగింది. ఈ అంశంపై రాష్ట్ర అసెంబ్లీలో సైతం చర్చకు రావడం రాజకీయపరంగా ఈ ఏడాది మరిచిపోలేనిదిగా చెప్పవచ్చు. అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన డీసీసీబీ పాలకమండలి రద్దు ఈ ఏడాదిలో రాజకీయ దుమారంగా మారింది.

సంక్షేమబాట

2017 సంక్షేమ సంవత్సరంగా నిలుస్తోంది. ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. తెలంగాణలో ఆడబిడ్డల పండుగగా చెప్పుకునే సద్దుల బతుకమ్మ పండుగ కానుకగా ప్రభుత్వం ఆడబిడ్డలకు సారె పథకానికి ఈ ఏడాదిలోనే శ్రీకారం చుట్టింది. పేద మహిళలందరికీ ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది. ఎవరూ ఆసరా లేని ఒంటరి మహిళలకు ప్రభుత్వం అండగా నిలిచే ఒంటరి మహిళా పింఛన్ పథకాన్ని ఈ ఏడాదే అమలు చేసింది. ఒంటరి మహిళలకు పింఛన్లు అందజేసే పథకం ఈ ఏడాది నుంచే అమలు జరుగుతోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ పరిరక్షణ కోసం భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని ఈ సంవత్సరం నుంచే షురూ చేసింది. సెంటు భూమి కూడా పరాయిల పాలు కాకుండా ఉండేందుకు పక్కాగా భూరికార్డుల ప్రక్షాళన చేపట్టింది. ప్రభుత్వ ఆస్పత్రులపై భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం ఈ ఏడాది బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించిన ఆడబిడ్డల కేసీఆర్ కిట్లను అందజేసే పథకాన్ని ప్రారంభించింది. సుమారు 15 వేల కేసీఆర్ కిట్ల కార్యక్రమం ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించింది.

ప్రగతి పరుగులు

అర్బన్ జిల్లా ఈ ఏడాది అభివృద్ధిలో పరుగులు పెట్టింది. వరంగల్ నగరాన్ని హైదరాబాద్‌స్థాయిలో అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ఈ ఏడాది అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. నగరానికి వడ్డాణంగా ఉంటే ఔటర్ రింగ్ రోడ్డుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. దీంతో పాటు రూ.20 కోట్లతో మడికొండలో ఐటీ ఇంక్యుబేషన్ సెంటర్ 2వ దశ పనులను ప్రారంభించారు. యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు టాస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అర్బన్ జిల్లాను ఐటీ హబ్‌గా, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశలో చర్యలు చేపట్టారు. అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలతో ఇక్కడ ఒప్పందాలు చేసుకున్నారు. మడికొండ ఐటీ పార్కులో నూతనంగా అంతర్జాతీయ సియంట్ కంపెనీ రూ.6 కోట్లతో మొదటిదశలో ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ సెంటర్ పనులను ఈ ఏడాదిలోనే ప్రారంభించింది. స్మార్ట్‌సిటీగా అర్బన్ జిల్లా కేంద్రాన్ని తీర్చిదిద్దే దిశలో అనేక అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. 4 లైన్ల స్మార్ట్ రోడ్ల పనులను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అర్బన్ జిల్లాలోని అమ్మవారిపేటలో మానవ మలమూత్ర వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు. త్రినగరిలో నిత్యం ట్రాఫిక్ జామ్‌లతో నగరవాసులతో నరకం చూపెడుతున్న ఫాతిమానగర్ బ్రిడ్జికు సమాంతరంగా 2వ బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారు. పోలీస్ వ్యవస్థలో ఈ ఏడాది ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. రూ.50 కోట్లతో కంట్రోల్ కమాండ్ యూనిట్ ఏర్పాటుకు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి శంకుస్థాపన చేశారు.



రాష్ట్రపతి నుంచి స్కోచ్ అవార్డు అందుకుంటున్న మేయర్ నన్నపునేని నరేందర్ (ఫైల్)



కార్పొరేటర్ అనిశెట్టి మురళి మృతదేహం(ఫైల్)

కలిచివేసిన ఘటనలు

2017 మధురస్మృతులతోపాటు చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. అనేక కలిచివేసే సంఘటనలకు సాక్షిగా ఈ ఏడాది నిలిచింది. సిట్టింగ్ కార్పొరేటర్ అనిశెట్టి మురళీమనోహర్ దారుణ హత్యకు గురైన సంఘటన నగరవాసులను కలిచివేసింది. కాజీపేటలో రిటైర్డ్ ఏఎస్సై దంపతులు శివరాత్రి నాగేశ్వర్‌రావు–ఉపేంద్ర ఆత్మహత్య చేసుకున్నారు. మాజీ మావోయిస్టు గోపన్న ఆత్మహత్య చేసుకోవడం కలిచివేసిన సంఘటన. ఈ ఏడాది ఈత సరదా పలువురు చిన్నారులను మృత్యుఒడిలోకి తీసుకెళ్లింది. 1వ డివిజన్ ఈదులకుంట చెరువులో ఈత సరదాకు వెళ్లి నీటమునిగి మృత్యువాత పడిన సంఘటన కలిచివేసింది. ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు చెరువులో పడి మృత్యువాత పడ్డారు. నగర శివారు బెస్తం చెరువు వద్ద తల్లి, ఇద్దరు బిడ్డలతో ఆత్మహత్య చేసుకోగా తల్లీ, బిడ్డలు మృతి చెందిన సంఘటనలు మరిచిపోలేని ఘటనగా నిలిచింది. రోహిణి ఆస్పత్రిలో అగ్ని ప్రమాద ఘటనలో ఇద్దరు రోగులు మృతి చెందడం ఈ ఏడాది మిగిల్చిన చేదు జ్ఞాపకం.



వేడుకల జోష్

ఈ ఏడాది అనేక వేడుకలతో యువతలో జోష్ నింపింది. సినిమా షూటింగ్‌లు, ఎంసీఏ సినిమా ప్రీ రిలీజ్ వేడుకకు వేదికగా నిలిచింది. మొదటిసారిగా సినిమా ప్రీ రిలీజ్ వేడుక వరంగల్ నగరంలో జరిగాయి. నిట్‌లో టెక్నోజియం సంబురాలు, కేఎంసీలో ఉత్కర్ష విద్యార్థిలో కాన్ని ఉద్రూతలూగించింది. వీరితో పాటు నగరంలో ఈ ఏడాది అనేక టీవీ షోలకు వేదికైంది. బుల్లితెర నటులతో కిరాక్ కబడ్డీ పోటీలు వరంగల్‌లో ఐదు రోజుల పాటు నిర్వహించడం నగర యువతలో ఉత్సాహాన్ని నింపింది. ఇలా 2017 సంవత్సరం కొన్ని మరకలు, అనేక మెరుపులతో మరికొద్ది గంటల్లో కాలగర్భంలో కలిసిపోనుంది.

స్పోర్ట్స్ హబ్‌గా వరంగల్



ఉర్సు చెరువులో జరిగిన పోలీస్ క్రీడల్లో పడవ పోటీలు

- ప్రతిష్టాత్మక పోటీలకు వేదిక
- రూ. 8 కోట్లతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు
- జాతీయ జూడో, చెస్, టార్గెట్ బాల్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు
- రాష్ట్రస్థాయిలో స్విమ్మింగ్

వరంగల్‌స్పోర్ట్స్, డిసెంబర్ 30: అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు నెలవుగా నిలిచిన వరంగల్ జిల్లా 2017లో స్పోర్ట్స్‌హబ్‌గా నిలిచింది. ఈ ఏడాది జిల్లా వేదికగా పలు జాతీయస్థాయి పోటీలను నిర్వహించి అందరిచేత ప్రశంసలు అందుకున్నారు పలు క్రీడాసంఘాల నిర్వాహకులు. అలాగే అప్పటిదాకా దోబూచులాట ఆడి జిల్లాకు కేటాయించి అంతలోనే మరో జిల్లా కు తరలిన సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను వరంగల్‌లోనే ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం మరో ప్రకటన విడుదల చేసింది. అంతేకాకుండా సింథటిక్‌ట్రాక్ ఏర్పాటుకు దాదాపు రూ. 8కోట్లు విడుదల చేయనున్నట్లు, త్వరలో ట్రాక్ పనులు ప్రారంభించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొనడంతో జిల్లాకు మరో ప్రత్యేకత సంతరించుకోనుంది.

ఘనంగా పోటీల నిర్వహణ..

2017లో నగరంలో పలు జాతీయస్థాయి పోటీలు నిర్వహించారు. నెలవ్యవధిలోనే ఐదు క్రీడాంశాల్లో జరిగిన ఈపోటీల్లో పలు రాష్ట్రాలకు చెందిన దాదాపు 3000 మంది క్రీడాకారులు వరంగల్ ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఇందులో భాగంగా అక్టోబర్ 1నుంచి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇండోర్ హాల్ వేదికగా జూడో పోటీలను జిల్లా జూడో సమాఖ్య నిర్వహించింది. ఈ పోటీల్లో 800 మందికి పైగా క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించారు. నవంబర్ 10 నుంచి14వరకు ఎస్‌జీఎఫ్‌ఐ(పాఠశాల క్రీడల సమాఖ్య) ఆధ్వర్యంలో హన్మకొండ జేఎన్ఎస్ వేదికగా టార్గెట్‌బాల్, సాఫ్ట్‌టెన్నిస్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను, మున్సిపల్ ఇండోర్ వేదికగా చదరంగం క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారు.

'ఖాకీ'ల్లో నూతనోత్తేజం

నిత్యం విధి నిర్వహణలో కేసులతో పరుగెత్తే ఖాకీలకు హన్మకొండ జేఎన్ఎస్ ప్రాంగణం వేదికగా పలు క్రీడాంశాల్లో క్రీడా పోటీలను నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో మార్చి 3నుంచి 7వరకు జరిగిన ఈపోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యికి పైగా పోలీసులు పలు క్రీడల్లో తమ సత్తా చాటారు.



ఏప్రిల్‌లో జరిగిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహిని (ఫైల్)



మానవ మలమూత్ర వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి కేటీఆర్ (ఫైల్)

కేసీఆర్ కిట్లతో ప్రభుత్వ ఆస్పత్రిలో బాలింతలు



- జిల్లాకు కలిసొచ్చిన 2017వ సంవత్సరం
- నగరానికి వడ్డాణంగా ఔటర్ రింగ్ రోడ్డు
- ఫాతిమా బ్రిడ్జికి సమాంతరంగా బ్రిడ్జి నిర్మాణం
- శంకుస్థాపన చేసిన సీఎం కేసీఆర్
- రూ.50 కోట్లతో కంట్రోల్ కమాండ్ యూనిట్
- వరంగల్‌కు స్కోచ్ అవార్డు
- కేసీఆర్ కిట్లతో ప్రభుత్వాస్పత్రుల్లో పెరిగిన సాధారణ ప్రసవాలు
- భూ తగాదాల పరిష్కారానికి రికార్డుల ప్రక్షాళన

కాలం ఎప్పుడూ కరిగిపోయేదే. కదిలిపోయేదే.. ఆ క్రమంలో కొన్ని మెరుపులు. కొన్ని మరకలు కొంత వెలితి. మరెంతో వెలుగు. పగలూ.. రేయీ కలిస్తేనే రోజుగా లెక్క కట్టినట్టే చీకటి ఉంటేనే వెలుతురుకు విలువే కాదు. మెరుపూ ఎక్కువే. కాల ప్రవాహంలో మన ముందు మరో క్యాలెండర్ మరికొద్ది గంటల్లో నెమ్మదిగా జారిపోబోతోంది. పోతూపోతూ ఇదిగో నా ప్రయాణంలో మీ డైరీని ఒక్కసారి తిప్పేయండని గుర్తుచేస్తోంది. 2017 తొలి గడియల నుంచి ఈ ఏడాది ముగిసే వరకు కాలగమనంలో వరంగల్ అర్బన్ జిల్లాలో మెరుపులు, మరకలు ఇవి..

కొన్ని మరకలు
అనేక మెరుపులు..!

యాది 2017

(వరంగల్, నమస్తే తెలంగాణ/రెడ్డికాలనీ)

కాళ్లకు ప్రగతి చక్రాలు కట్టుకుని పరుగులు తీస్తున్న సర్కారు సంకల్పానికి కేసీఆర్ ఆశించిన వికాస దర్శనానికి ప్రతీసారి ఓరుగల్లుది వినూత్న ప్రస్థానమే. ఓరుగల్లు మొదటి నుంచి సభల జిల్లా.. సమర ఖిల్లాగా పేరున్నట్లుగానే 2017 కూడా తన స్థానాన్ని సొంతం చేసుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిని వరంగల్ ప్రత్యేకంగా ఆశించడమే కాకుండా అబ్బురపడే సందర్భాలకు అర్బన్ జిల్లా నెలువైంది. పాలనా వికేంద్రీకరణ కొత్త అధ్యయనానికి తెర తీసిన కాలానికి కొలమానంగా నిలిచింది ఈ ఏడాదే. కాలాన్ని సైతం కదిలించే హృదయవిదారక సంఘటనలు, కారు చీకటి ఉదాంతాలు కొన్ని ఓరుగల్లు మది నుంచి ఎంత వద్దన్నా తొలగిపోవు. చెరువులోపడి మృత్యువాతపడ్డ బిడ్డలు కావచ్చు, 33 ఏళ్ల సుదీర్ఘ విప్లవోద్యమ ప్రస్థానం నుంచి తల్లి వద్దకు చేరిన జంపన్న కావచ్చు. పదవిలో ఉండగానే అత్యంత కిరాతకంగా జరిగిన అనిశెట్టి మురళీమనోహర్ హత్య కావచ్చు, అరణ్యగర్భం నుంచి వచ్చిన చాలా కాలానికి ఆత్మహత్యకు పాల్పడిన మాజీ మావోయిస్టు గోపన్న కావచ్చు, ఇటువంటి ఉదంతాలతోపాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఓరుగల్లు కీర్తిపతాకను ఎగురవేసిన ఖ్యాతిగాంచిన గడ్డని మరోసారి స్పష్టమైంది ఇదే సంవత్సరం.

పదవుల పందేరాలు

ఈ ఏడాది ఉద్యమబిడ్డలకు పదవుల పందేరం జరిగింది. మొదటి నుంచి ఉద్యమంలో ఉన్నవారికి సముచితస్థానం దక్కింది. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన గుండు సుధారాణికి జోడు పదవులు లభించాయి. టీఆర్‌ఎస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్ష పదవితోపాటు రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ పదవీ దక్కింది. బొల్లం సంపత్‌కుమార్‌కు రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ పదవి లభించింది. ఖాదీ, గ్రామోద్యోగ బోర్డు చైర్మన్‌గా యూసఫ్ జావేద్ నియమకమయ్యారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న కేతిరెడ్డి వాసుదేవరెడ్డికి రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్‌గా పదవి దక్కింది. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్‌గా లింగంపల్లి కిషన్‌రావు, గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సంస్థ చైర్మన్‌గా కన్నెబోయిన రాజయ్యయాదవ్ నియామకమయ్యారు.

అవార్డులు.. రివార్డులు

వరంగల్ అర్బన్ జిల్లా 2017 సంవత్సరంలో అంతర్జాతీయ కీర్తిని సంపాదించుకుంది. అనేక అవార్డులు, రివార్డులను సొంతం చేసుకుంది. వరంగల్ మహానగర పాలక సంస్థకు స్వచ్ఛభారత్ మెరిట్ ఆఫ్ ఆర్డర్ కేటగిరిలో అంతర్జాతీయ స్కోచ్ అవార్డు దక్కింది. స్వచ్ఛత వారసత్వ నగరంగా కేంద్ర పర్యాటక శాఖ వరంగల్ కార్పొరేషన్‌కు స్వచ్ఛత అవార్డును ప్రక టించింది. నగర ప్రథమ పౌరుడు నన్నపునేని నరేందర్ దేశప్రథమ పౌరుడైన రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ ఏడాదిలోనే వరంగల్ అర్బన్ జిల్లా మల, మూత్ర విసర్జన రహిత(ఓడీఎఫ్) జిల్లాగా రికార్డు సాధించింది. వరంగల్ నగరంలోని కొత్తవాడ చేనేతకు అంతర్జాతీయ కీర్తి దక్కింది. అమెజాన్ సంస్థ కొత్తవాడ దర్రీకి మార్కెటింగ్ అవకాశం కల్పించింది. దీంతో వరంగల్ అర్బన్ జిల్లా కీర్తి అంతర్జాతీయ మార్కెటింగ్ రంగంలో చోటు దక్కించుకుంది.



ఎంసీఏ సినిమా ప్రీ రిలీజ్ వేడుకల్లో నటీనటులు(ఫైల్)

సభల సంబురం

సభల జిల్లాగా పేరున్న ఓరుగల్లు ఈ ఏడాది భారీ సభలకు వేదికగా నిలిచింది. ఉద్యమ పార్టీ నుంచి నేటి అధికార పార్టీగా మారిన టీఆర్‌ఎస్ పార్టీ సక్సెస్ సభలు వరంగల్ అర్బన్ జిల్లాలోనే జరిగిన రికార్డు ఉంది. టీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏప్రిల్ 27న ప్రగతి నివేదన సభ పేరిట భారీ బహిరంగ సభకు అర్బన్ జిల్లా వేదికగా నిలిచింది. లక్షలాది మంది జనం తరలివచ్చిన ఈ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. వలస పాలకుల పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత స్వరాష్ట్ర పాలనలో జరిగిన అభివృద్ధిని వరంగల్ అర్బన్ జిల్లా నడిబొడ్డు నుంచి ఈ సభ ద్వారా సీఎం కేసీఆర్ ప్రజలకు వివరించారు. వరంగల్ అర్బన్ జిల్లా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న కేటీఆర్ నవంబర్ 18న నిర్వహించిన సభ సైతం అర్బన్ జిల్లా వేదికగా మారింది. రాజకీయ సభలే కాకుండా అధ్యాత్మిక, ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా అనేక సమావేశాలకు, సభలకు జిల్లా వేదికగా మారింది. మహిళా శక్తికి నిదర్శనంగా నిలుస్తున్న ములుకనూరు మహిళా సొసైటీ స్వర్ణోత్సవ సంబురాలకు 2017 వేదికగా నిలిచింది.

రాజకీయ దుమారం

ఈ ఏడాది పలు సంఘటనలు రాజకీయ దుమారానికి దారి తీశాయి. కొన్ని పార్టీలు పూర్తిగా ఖాళీ అయ్యాయి. వామపక్ష పార్టీలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. సీనియర్ నేతలు పార్టీలు మారడంతో రాజకీయ కలకలానికి దారి తీసింది. జిల్లాలో దశాబ్ద కాలంగా టీడీపీ జెండా పట్టిన మాజీ ఎమ్మెల్యేలు సీతక్క, వేం నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థంపుచ్చుకోవడం జిల్లాలో రాజకీయ దుమారం రేపింది. వారి బాటే పార్టీ సీనియర్ నేతలు సైతం టీడీపీని వీడడం ఈ ఏడాది వరంగల్ అర్బన్ జిల్లాలో టీడీపీ ఖాళీ అయింది. కరుడుకట్టిన వామపక్ష పార్టీల నాయకులు మూకుమ్మడిగా పార్టీని వీడి టీఆర్‌ఎస్‌లో చేరడం అర్బన్ జిల్లాలో దాదాపుగా సీపీఎం పార్టీ తుడిచిపెటుకుపోయింది. 2017 సీపీఎం పార్టీకి చేదు జ్ఞాపకాలను మిగి ల్చింది. దీంతోపాటు కాంగ్రెస్ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తిరుమల హాచరీస్ భూముల కబ్జా వ్యవహారం రాజకీయ దుమారాన్ని ఈ ఏడాదిలోనే జరిగింది. ఈ అంశంపై రాష్ట్ర అసెంబ్లీలో సైతం చర్చకు రావడం రాజకీయపరంగా ఈ ఏడాది మరిచిపోలేనిదిగా చెప్పవచ్చు. అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన డీసీసీబీ పాలకమండలి రద్దు ఈ ఏడాదిలో రాజకీయ దుమారంగా మారింది.

సంక్షేమబాట

2017 సంక్షేమ సంవత్సరంగా నిలుస్తోంది. ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. తెలంగాణలో ఆడబిడ్డల పండుగగా చెప్పుకునే సద్దుల బతుకమ్మ పండుగ కానుకగా ప్రభుత్వం ఆడబిడ్డలకు సారె పథకానికి ఈ ఏడాదిలోనే శ్రీకారం చుట్టింది. పేద మహిళలందరికీ ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది. ఎవరూ ఆసరా లేని ఒంటరి మహిళలకు ప్రభుత్వం అండగా నిలిచే ఒంటరి మహిళా పింఛన్ పథకాన్ని ఈ ఏడాదే అమలు చేసింది. ఒంటరి మహిళలకు పింఛన్లు అందజేసే పథకం ఈ ఏడాది నుంచే అమలు జరుగుతోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ పరిరక్షణ కోసం భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని ఈ సంవత్సరం నుంచే షురూ చేసింది. సెంటు భూమి కూడా పరాయిల పాలు కాకుండా ఉండేందుకు పక్కాగా భూరికార్డుల ప్రక్షాళన చేపట్టింది. ప్రభుత్వ ఆస్పత్రులపై భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం ఈ ఏడాది బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించిన ఆడబిడ్డల కేసీఆర్ కిట్లను అందజేసే పథకాన్ని ప్రారంభించింది. సుమారు 15 వేల కేసీఆర్ కిట్ల కార్యక్రమం ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించింది.

ప్రగతి పరుగులు

అర్బన్ జిల్లా ఈ ఏడాది అభివృద్ధిలో పరుగులు పెట్టింది. వరంగల్ నగరాన్ని హైదరాబాద్‌స్థాయిలో అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ఈ ఏడాది అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిం ది. నగరానికి వడ్డాణంగా ఉంటే ఔటర్ రింగ్ రోడ్డుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. దీంతో పాటు రూ.20 కోట్లతో మడికొండలో ఐటీ ఇంక్యుబేషన్ సెంటర్ 2వ దశ పనులను ప్రారంభించారు. యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు టాస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అర్బన్ జిల్లాను ఐటీ హబ్‌గా, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశలో చర్యలు చేపట్టారు. అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలతో ఇక్కడ ఒప్పందాలు చేసుకున్నారు. మడికొండ ఐటీ పార్కులో నూతనంగా అంతర్జాతీయ సియంట్ కంపెనీ రూ.6 కోట్లతో మొదటిదశలో ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ సెంటర్ పనులను ఈ ఏడాదిలోనే ప్రారంభించింది. స్మార్ట్‌సిటీగా అర్బన్ జిల్లా కేంద్రాన్ని తీర్చిదిద్దే దిశలో అనేక అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. 4 లైన్ల స్మార్ట్ రోడ్ల పనులను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అర్బన్ జిల్లాలోని అమ్మవారిపేటలో మానవ మలమూత్ర వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు. త్రినగరిలో నిత్యం ట్రాఫిక్ జామ్‌లతో నగరవా సులతో నరకం చూపెడుతున్న ఫాతిమానగర్ బ్రిడ్జికు సమాంతరంగా 2వ బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారు. పోలీస్ వ్యవస్థలో ఈ ఏడాది ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. రూ.50 కోట్లతో కంట్రోల్ కమాండ్ యూనిట్ ఏర్పాటుకు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి శంకుస్థాపన చేశారు.



రాష్ట్రపతి నుంచి స్కోచ్ అవార్డు అందుకుంటున్న మేయర్ నన్నపునేని నరేందర్ (ఫైల్)

కార్పొరేటర్ అనిశెట్టి మురళి మృతదేహం(ఫైల్)



కలిచివేసిన ఘటనలు

2017 మధురస్మృతులతోపాటు చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. అనేక కలిచివేసే సంఘటనలకు సాక్షిగా ఈ ఏడాది నిలిచింది. సిట్టింగ్ కార్పొరేటర్ అనిశెట్టి మురళీమనోహర్ దారుణ హత్యకు గురైన సంఘటన నగరవాసులను కలిచివేసింది. కాజీపేటలో రిటైర్డ్ ఏఎస్సై దంపతులు శివరాత్రి నాగేశ్వర్‌రావు-ఉపేంద్ర ఆత్మహత్య చేసుకున్నారు. మాజీ మావోయిస్టు గోపన్న ఆత్మహత్య చేసుకోవడం కలిచివేసిన సంఘటన. ఈ ఏడాది ఈత సరదా పలువురు చిన్నారులను మృత్యుఒడిలోకి తీసుకెళ్లింది. 1వ డివిజన్ ఈదుల కుంట చెరువులో ఈత సరదాకు వెళ్లి నీటమునిగి మృత్యువాత పడిన సంఘటన కలిచివేసింది. ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు చెరువులో పడి మృత్యువాత పడ్డారు. నగర శివారు బెస్తం చెరువు వద్ద తల్లి, ఇద్దరు బిడ్డలతో ఆత్మహత్య చేసుకోగా తల్లీ, బిడ్డలు మృతి చెందిన సంఘటనలు మరిచిపోలేని ఘటనగా నిలిచింది. రోహిణి ఆస్పత్రిలో అగ్ని ప్రమాద ఘటనలో ఇద్దరు రోగులు మృతి చెందడం ఈ ఏడాది మిగిల్చిన చేదు జ్ఞాపకం.



వేడుకల జోష్

ఈ ఏడాది అనేక వేడుకలతో యువతలో జోష్ నింపింది. సినిమా షూటింగ్‌లు, ఎంసీఏ సినిమా ప్రీ రిలీజ్ వేడుకకు వేదికగా నిలిచింది. మొదటిసారిగా సినిమా ప్రీ రిలీజ్ వేడుక వరంగల్ నగరంలో జరిగాయి. నిట్‌లో టెక్నోజియం సంబురాలు, కేఎంసీలో ఉత్కర్ష విద్యార్థిలో కాన్ని ఉర్రూతలూగించింది. వీరితో పాటు నగరంలో ఈ ఏడాది అనేక టీవీ షోలకు వేదికైంది. బుల్లితెర నటులతో కిరాక్ కబడ్డీ పోటీలు వరంగల్‌లో ఐదు రోజుల పాటు నిర్వహించడం నగర యువతలో ఉత్సాహాన్ని నింపింది. ఇలా 2017 సంవత్సరం కొన్ని మరకలు, అనేక మెరుపులతో మరికొద్ది గంటల్లో కాలగర్భంలో కలిసిపోనుంది.

స్పోర్ట్స్ హబ్‌గా వరంగల్



ఉర్సు చెరువులో జరిగిన పోలీస్ క్రీడల్లో పడవ పోటీలు

- ప్రతిష్టాత్మక పోటీలకు వేదిక
- రూ. 8 కోట్లతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు
- జాతీయ జూడో, చెస్, టార్గెట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు
- రాష్ట్రస్థాయిలో స్విమ్మింగ్

వరంగల్‌స్పోర్ట్స్, డిసెంబర్ 30: అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు నెలవుగా నిలిచిన వరంగల్ జిల్లా 2017లో స్పోర్ట్స్‌హబ్‌గా నిలిచింది. ఈ ఏడాది జిల్లా వేదికగా పలు జాతీయస్థాయి పోటీలను నిర్వహించి అందరిచేత ప్రశంసలు అందుకున్నారు పలు క్రీడాసంఘాల నిర్వాహకులు. అలాగే అప్పటిదాకా దోబూచులాట ఆడి జిల్లాకు కేటాయించి అంతలోనే మరో జిల్లా కు తరలిన సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను వరంగల్‌లోనే ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం మరో ప్రకటన విడుదల చేసింది. అంతేకాకుండా సింథటిక్‌ట్రాక్ ఏర్పాటుకు దాదాపు రూ. 8కోట్లు విడుదల చేయనున్నట్లు, త్వరలో ట్రాక్ పనులు ప్రారంభించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొనడంతో జిల్లాకు మరో ప్రత్యేకత సంతరించుకోనుంది.

ఘనంగా పోటీల నిర్వహణ..

2017లో నగరంలో పలు జాతీయస్థాయి పోటీలు నిర్వహించారు. నెలవ్యవధిలోనే ఐదు క్రీడాంశాల్లో జరిగిన ఈపోటీల్లో పలు రాష్ట్రాలకు చెందిన దాదాపు 3000 మంది క్రీడాకారులు వరంగల్ ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఇందులో భాగంగా అక్టోబర్ 1నుంచి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇండోర్ హాల్ వేదికగా జూడో పోటీలను జిల్లా జూడో సమాఖ్య నిర్వహించింది. ఈ పోటీల్లో 800 మందికి పైగా క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించారు. నవంబర్ 10 నుంచి14వరకు ఎస్‌జీఎఫ్‌ఐ(పాఠశాల క్రీడల సమాఖ్య) ఆధ్వర్యంలో హన్మకొండ జేఎన్‌ఎస్ వేదికగా టార్గెట్‌బాల్, సాఫ్ట్‌టెన్నిస్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను, మున్సిపల్ ఇండోర్ వేదికగా చదరంగం క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారు.

'ఖాకీ'ల్లో నూతనోత్తేజం

నిత్యం విధి నిర్వహణలో కేసులతో పరుగెత్తే ఖాకీలకు హన్మకొండ జేఎన్‌ఎస్ ప్రాంగణం వేదికగా పలు క్రీడాంశాల్లో క్రీడా పోటీలను నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో మార్చి 3నుంచి 7వరకు జరిగిన ఈపోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యికి పైగా పోలీసులు పలు క్రీడల్లో తమ సత్తా చాటారు.



ఏప్రిల్‌లో జరిగిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహిని (ఫైల్)



మానవ మలమూత్ర వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి కేటీఆర్ (ఫైల్)

45. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ఏ తేదీన జరిగాయి?
1) నవంబర్ 8 2) నవంబర్ 9
3) నవంబర్ 10 4) నవంబర్ 7

46. ఐక్యరాజ్యసమితి రూపొందించిన స్వచ్ఛ నగర జాబితాలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన రాష్ట్రం?
1) కేరళ 2) తమిళనాడు
3) ఒడిశా 4) తెలంగాణ

47. భారత అంతరిక్ష విభాగం ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?
1) 1969 2) 1972 3) 1975 4) 1979

48. పీఎస్‌ఎల్వీలోని ఏదశను 'వికాస్' అని అంటారు?
1) మొదటి 2) రెండో 3) మూడో 4) నాలుగో

49. మొదటి రీయూజబుల్ లాంచ్ వెహికిల్ (ఆర్‌ఎల్వీ-టీడీ)ను ఇస్రో ఎప్పుడు ప్రయోగించింది?
1) 2016, మే 2) 2016, జూన్
3) 2016, జూలై 4) 2016, ఆగస్టు

50. భారత్ తొలిసారిగా రాకెట్‌ను ఎప్పుడు ప్రయోగించింది?
1) 1963, నవంబర్ 21 2) 1975, ఏప్రిల్ 1
3) 1969, ఆగస్టు 15 4) 1975, ఏప్రిల్ 19

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

2018 కామన్వెల్త్ క్రీడల్లో క్రీడాంశాలు ఎన్ని?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ (మణిపూర్‌లో) ఎప్పటి నుంచి ఎప్పటి వరకు నిర్వహించనున్నారు. ?
1) జనవరి 3 నుంచి 5 వరకు
2) జనవరి 3 నుంచి 7 వరకు
3) మార్చి 5 నుంచి 7 వరకు
4) మార్చి 18 నుంచి 22 వరకు

2. జనవరిలో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సు ఎన్నోది?
1) 48 2) 47 3) 46 4) 45

3. ఫిబ్రవరి 14 నుంచి 17 వరకు అంతర్జాతీయ ఖనిజ సదస్సును ఏ నగరంలో నిర్వహించనున్నారు?
1) బెంగళూరు 2) మైసూరు
3) హైదరాబాద్ 4) ముంబై

4. జనవరి 24 నుంచి 26 వరకు అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు ఏ నగరంలో నిర్వహించనున్నారు?
1) ముంబై 2) విశాఖపట్నం
3) చెన్నై 4) హైదరాబాద్

5. కింది వాటిలో ఫిబ్రవరి 22 నుంచి 24 వరకు హైదరాబాద్‌లో ఏ సమావేశాలు జరుగనున్నాయి?
1) పర్యావరణం 2) ఏషియన్
3) జీవవైవిధ్యం 4) ఐటీ కాంగ్రెస్

6. ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఐటీ కాంగ్రెస్ సదస్సు ఎక్కడ నిర్వహించనున్నారు?
1) హెచ్‌ఐసీసీ 2) ఎల్‌బీస్టేడియం 3) హైటెక్‌సిటీ
4) మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రం

7. రాష్ట్రంలో కొత్తగా ఎన్ని లెదర్ పార్క్‌లను ఏర్పాటు చేయనున్నారు?
1) 6 2) 7 3)8 4) 9



8. కామన్వెల్త్ క్రీడలు -2018 ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో జరుగనున్నాయి. ఇందులో ఎన్ని క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు.
1) 20 2) 14 3) 15 4) 18

9. 2017, డిసెంబర్ 28 నాటికి భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడి ఎన్నేండ్లు పూర్తయ్యాయి?
1) 122 2) 133 3) 134 4) 135

10. ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌గా విశ్వనాథన్ ఆనంద్ నిలిచాడు. ఈ టోర్నీని ఏ దేశంలో నిర్వహించారు?
1) ఇరాన్ 2) రష్యా 3) ఇంగ్లండ్ 4) సౌదీ అరేబియా

11. అత్యంత ప్రభావితమైన అమెరికా అధ్యక్షుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నవారు?
1) బరాక్ ఒబామా 2) డొనాల్డ్ ట్రంప్
3) జార్జ్ బుష్ 4) బిల్‌క్లింటన్

12. 2017లో అత్యధికంగా డెంగీ కేసులు నమోదైన రాష్ట్రం?
1) తమిళనాడు 2) తెలంగాణ



3) మధ్యప్రదేశ్ 4) కర్ణాటక

13. డిసెంబర్ 26న రెండోసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్‌రూపాని ఏ దేశంలో జన్మించారు?
1) మయన్మార్ 2) పాకిస్థాన్
3) బంగ్లాదేశ్ 4) జపాన్

14. వింటర్ ఒలింపిక్స్‌లో 85 రోబో వాలంటీర్లను ఉపయోగించనున్న దేశం?
1) జర్మనీ 2) చైనా 3) దక్షిణ కొరియా 4) జపాన్

15. 2017కు గాను గోల్డెన్ పికాక్ అవార్డు కింది ఏ అంతర్జాతీయ విమానాశ్రయానికి లభించింది
1) రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
2) ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
3) ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయం
4) నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం

16. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ రోజున ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 25 2) డిసెంబర్ 26
3) డిసెంబర్ 27 4) డిసెంబర్ 28

17. 2017కు గాను అత్యధిక పారితోషికం అందుకుంటున్న సంగీత దర్శకులతో ఫోర్బ్స్ రూపొందించిన జాబితాలో అగ్రస్థానంలో ఉన్నవారు?
1) జస్టిన్ బీబర్ 2) బియాన్స్
3) డ్రేక్ 4) డిడ్డీ

18. 2017, డిసెంబర్ 25న బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా ఏ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు?
1) రాయ్‌బరేలీ 2) బెనారస్
3) కోల్‌కతా 4) మైసూర్

19. 2018, జనవరి 1న ప్రభుత్వ దవాఖానలో జన్మించిన తొలి బిడ్డకు డిగ్రీ వరకు ఉచిత విద్యను అందించే 'అదృష్ట సరస్వతి' కార్యక్రమం ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నది?
1) తెలంగాణ 2) మధ్యప్రదేశ్
3) హిమాచల్‌ప్రదేశ్ 4) కర్ణాటక

20. జాతీయ పారా స్పోర్ట్స్ ఫౌండేషన్ (పీఎస్‌ఎఫ్) అధ్యక్షుడిగా నియమితులైనవారు?
1) మురళీకాంత్ పటేకర్ 2) ప్రదీప్ రాజ్
3) సీకే కౌశల్ 4) డీ సర్వేష్‌కుమార్ తివారీ

21. డిసెంబర్ 27న హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా జైరాం ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆ రాష్ట్రంలో బీజేపీ గెలిచిన ఎమ్మెల్యే స్థానాల సంఖ్య?
1) 45 2) 46 3) 47 4) 44

22. మేఘాలయా రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్య?
1) 34 2) 40 3) 67 4) 60

23. దేశంలో తొలిసారి ఏ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో 'నోటా'ను ప్రవేశపెట్టారు?
1) మధ్యప్రదేశ్ 2) సిక్కిం
3) ఛత్తీస్‌గఢ్ 4) తమిళనాడు

24. రాష్ట్ర ప్రభుత్వం 'జైపూర్ పవర్ ప్లాంట్'ను ఏ జిల్లాలో నిర్మించనున్నది?
1) ఆదిలాబాద్ 2) నిజామాబాద్
3) కరీంనగర్ 4) సిద్దిపేట

25. 2018, జనవరి 1 నుంచి గురుకుల పాఠశాలల్లో 15 వస్తువులను పంపిణీ చేయనున్నారు. ఈ వస్తువుల కోసం ఎంత వెచ్చించనున్నారు?
1) 250 2) 260 3) 270 4) 290

26. కింది వారిలో 'హిట్ రిఫ్రెష్' పుస్తకంతో సంబంధం ఉన్న వ్యక్తి?
1) బిల్‌గేట్స్ 2) టిమ్ కుక్
3) సత్యనాదేళ్ల 4) అనిల్ అంబానీ

27. సూర్యుడి పై వాతావరణ అధ్యయనం కోసం ఆదిత్య-1 ఉపగ్రహాన్ని ఏ దేశం ప్రయోగించనున్నది?
1) జపాన్ 2) దక్షిణకొరియా
3) భారత్ 4) జర్మనీ

28. ఏ రాకెట్ సహాయంతో ఇస్రో ఒకేసారి 103 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది?
1) పీఎస్‌ఎల్వీ సీ-37 2) పీఎస్‌ఎల్వీ సీ-38
3) పీఎస్‌ఎల్వీ సీ-39 4) పీఎస్‌ఎల్వీ సీ-39

29. జింబాబ్వే అధ్యక్షుడిగా రాబర్ట్ ముగాబే ఎన్నేండ్లపాటు పనిచేశారు?
1) 36 2) 37 3) 38 4) 39

30. భారత్ ఇప్పటి వరకు ఎన్ని విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది?
1) 208 2) 209 3) 207 4) 206

31. ప్రపంచ పారా స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణపతకం సాధించిన భారత్‌కు చెందిన తొలి ప్లేయర్?
1) సౌరభ్ సంగ్వేకర్ 2) కాంచనమాల పాండే
3) సందీప్ సెజ్వాల్ 4) శ్రీహరి నటరాజ్

32. 2017, నవంబర్ 8 నుంచి 14 వరకు ఎన్నో అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవాలు హైదరాబాద్‌లో జరిగాయి?
1) 20 2) 19 3) 18 4) 21

33. 2017, నవంబర్ 20 నుంచి 28 వరకు ఎన్నో అంతర్జాతీయ చలనచిత్ర వేడుకలు గోవా రాజధాని పనాజీలో నిర్వహించారు?
1) 47 2) 48 3) 49 4) 46

34. కింది వాటిలో 2017లో ప్రియాంక చోప్రా అందుకున్న అవార్డు?
1) మదర్ థెరిస్సా 2) ఎంఎస్ స్వామినాథన్
3) దీన్ దయాళ్ యోజన అవార్డు
4) యునిసెఫ్ అవార్డు

35. కింది వాటిలో చెన్నై నగరంతో సంబంధం ఉన్న అంశం ?
1) ఎముకల బ్యాంకు ప్రధాన కార్యాలయం
2) మూత్ర బ్యాంకు ప్రధాన కార్యాలయం
3) చర్మ బ్యాంకు ప్రధాన కార్యాలయం 4) పైవన్నీ

36. దేశంలో తొలి సిమెంట్ కర్మాగారాన్ని 1905లో ఏ నగరంలో నిర్మించారు?
1) మైసూరు 2) ముంబై 3) చెన్నై 4) రాంచీ

37. కింది వాటిలో సరికాని దానిని గుర్తించండి?
1) హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్– ఆచార్య దేవ్‌వ్రత్
2) మణిపూర్ గవర్నర్– నజ్మాహెప్తుల్లా
3) తమిళనాడు– బన్వర్‌లాల్ పురోహిత్
4) జమ్ముకశ్మీర్– ఓం ప్రకాశ్ కోహ్లీ



38. ఇప్పటి వరకు ఎంత మంది మహిళలు ముఖ్యమంత్రులుగా పని చేశారు?
1) 14 2) 15 3) 16 4) 17

39. కింది ఏ రాష్ట్రంలో ఇప్పటి వరకు ముఖ్యమంత్రిగా మహిళ పనిచేయలేదు?
1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
3) బీహార్ 4) తమిళనాడు

40. 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం కేసులో ఎంపీ కనిమొళి, కేంద్ర మాజీ మంత్రి ఏ రాజాను నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు?
1) పాటియాల 2) మద్రాస్
3) ఢిల్లీ 4) పాట్నా

41. కింది వాటిలో ఆదర్శ సొసైటీ కుంభకోణం ఏ రాష్ట్రానికి సంబంధించినది?
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) ఆంధ్రప్రదేశ్ 4) ఒడిశా

42. తమిళనాడు రాష్ట్రం ఆర్కేనగర్ ఉపఎన్నికల్లో దినకరణ్ ఏ గుర్తుపై విజయం సాధించాడు?
1) ఈల 2) టోపీ 3) ఫ్యాన్ 4) సైకిల్

43. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సోనియాగాంధీ ఎన్నేండ్లపాటు పనిచేశారు?
1) 18 2) 19 3) 20 4) 21

44. ఏ రోజున భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాహుల్‌గాంధీ బాధ్యతలు స్వీకరించారు
1) డిసెంబర్ 19 2) డిసెంబర్ 20
3) డిసెంబర్ 16 4) డిసెంబర్ 21

సమాధానాలు

1-4	2-1	3-3	4-2	5-2	6-1
7-1	8-4	9-3	10-4	11-1	12-1
13-1	14-3	15-2	16-4	17-4	18-1
19-4	20-4	21-4	22-4	23-3	24-1
25-4	26-3	27-3	28-1	29-2	30-2
31-2	32-1	33-2	34-1	35-4	36-3
37-4	38-3	39-1	40-1	41-1	42-2
43-2	44-3	45-1	46-1	47-2	48-2
49-1	50-1.				

విజ్డమ్ 'టీఎస్‌పీఎస్సీ' బుక్స్

రైతులూ.. సహకరించండి

- వ్యవసాయ రంగ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం
- రైతును రాజు చేసేందుకే సీఎం పట్టుదల
- 24 గంటల విద్యుత్ చరిత్రలో నిలుస్తుంది
- ఆటోమేటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించాలి
- విద్యుత్ శాఖ సిబ్బందికి అభినందనలు
- ఎన్పీడీసీఎల్ ఉన్నత స్థాయి సమీక్షలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

వరంగల్ సబర్బన్, నమస్తే తెలంగాణ : వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని, రైతన్నను రారాజును చేయలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. దీని కోసం రైతులు రుణ మాఫీ మొదలు, భూరికార్డుల ప్రక్షాళన, వచ్చే వానాకాలం సీజన్ నుంచి ఎకరాకు ఏడాదికి రూ.8వేల పెట్టుబడితో పాటు వ్యవసాయానికి అతి ముఖ్యమైన విద్యుత్‌ను 24 గంటల పాటు నిరంతరం సరఫరా చేసే మహత్తర కార్యానికి శ్రీకారం చుట్టాడని, దీనిని విజయవంతం చేసే విషయంలో రైతులంతా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. నిరంతర విద్యుత్ సరఫరాకు అవరోధంగా మారిన ఆటోమేటిక్ స్టార్టర్లను రైతులే స్వయంగా తొలగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నేటి అర్ధరాత్రి నుంచి అన్ని రంగాలకు 24 గంటల పాటు విద్యుత్‌ను అందివ్వనున్న నేపథ్యంలో ఎన్పీడీసీఎల్‌లో శనివారం ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ముందుగా సంస్థ పరిధిలో 24 గంటల విద్యుత్‌కు ఎలా సిద్ధమయింది. మంత్రికి సీఎండీ గోపాల్‌రావు వివరించారు. మొత్తం రూ.279 కోట్లతో సంస్థ పరిధిలో నూతనంగా 220, 130, 33 కేవీ సబ్ స్టేషన్లను, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను, సరికొత్త విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు తమ సిబ్బంది సర్వసన్నద్దులై ఉన్నట్లు చెప్పారు. జనగామ, వర్ధన్నపేట ప్రాంతాల్లో కొన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని అవి కూడా తాత్కాలికమేనని అక్కడ నిర్మిస్తున్న సబ్‌స్టేషన్లు 15 రోజుల్లోగా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. అయితే కొన్ని చోట్ల సబ్‌స్టేషన్ల నిర్మాణాల కోసం స్థలాలను కేటాయించడంలో జాప్యం జరుగుతోందని సీఎండీ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి వివరాలను తనకు పంపించాలని ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి 15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మేడారం జాతరకు విద్యుత్ సరఫరాలో లోపాలు ఉండొద్దని మంత్రి సూచించారు. అయితే మేడారంలో కొత్తగా నిర్మించిన సబ్‌స్టేషన్‌కు రెండు రోజుల్లో విద్యుత్ సరఫరా చేస్తామని సీఎండీ చెప్పారు. ఈ సందర్భంగా సిబ్బందికి మంత్రి పలు సూచనలు ఇచ్చారు. ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపు విషయంలో రైతులపై ఒత్తిడి తేవద్దని వాటి వల్ల జరిగే నష్టాన్ని వివరించి స్వచ్ఛందంగా తొలగించుకునేలా చూడాలన్నారు. జనవరి 7 వరకు ఆటోమేటిక్ స్టార్టర్ల విషయంలో సీఎం సైతం మినహాయింపు ఇచ్చారని వివరించారు. వాల్ పోస్టర్లు, కరపత్రాల ద్వారా రైతులను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

నేటి అర్ధరాత్రి నుంచే 24 గంటల విద్యుత్ : డిప్యూటీ సీఎం కడియం

24 గంటల విద్యుత్ సరఫరాకు సంబంధించి సమీక్ష తర్వాత మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో కేవలం 6,574 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం మాత్రమే ఉండేదని, దానిని 14,555 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునే సామర్థ్యానికి పెంచుకున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి నుంచి ఇవ్వనున్న 24 గంటల విద్యుత్ సరఫరాతో 11 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం ఉంటుండగా 9 వేల మెగావాట్ల విద్యుత్ జనరేట్ అవుతోందని చెప్పారు. కేవలం మూడున్నరేళ్ల వయసున్న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయడం ద్వారా దేశ చరిత్రలో చిరస్థాయిలో నిలుస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పేర్కొన్నారు. శనివారం 24 గంటల విద్యుత్ సరఫరాపై ఎన్పీడీసీఎల్ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడక ముందు వ్యవసాయానికి కేవలం మూడు, నాలుగు గంటల పాటు మాత్రమే విద్యుత్ ఇచ్చేవారని గుర్తు చేశారు. నిత్యం ఏదో ఓ చోట కరెంటు కోసం ధర్నాలు, రాస్తారోకోలు ఉండేవన్నారు. రాష్ట్రంలో మొత్తం 23 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉంటే తెలంగాణ వచ్చే నాటికి కేవలం 6,574 మెగావాట్ల విద్యుత్‌ను మాత్రమే ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉండేదని, దానిని స్వరాష్ట్రంలో 7,491 మెగావాట్లకు పెంచామని ప్రకటించారు. ప్రస్తుతం మొత్తంగా కావాల్సిన రెండు వేల మెగావాట్ల విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. 24 గంటల విద్యుత్‌ను సరఫరాకు 12 వందల కోట్లు వెచ్చించి నూతన సబ్‌స్టేషన్లు, వందల కిలోమీటర్ల మేరకు విద్యుత్ లైన్లు, వేలాదిగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. విద్యుత్ రంగ అభివృద్ధి కోసం బడ్జెట్‌లో రూ.4 వేల కోట్ల పైబడి నిధులను కేటాయించామని, అవసరమనుకుంటే 6 నుంచి 7 వేల కోట్లకైనా బడ్జెట్‌ను పెంచుతామన్నారు. దేశంలో విద్యుత్ లభ్యత విషయంలో 99.78 సగటుతో ఎన్పీడీసీఎల్ రెండో స్థానంలో నిలువడం అభినందనీయమన్నారు. దీనికి సీఎండీతో పాటు సిబ్బందికి ప్రశంశలు తెలిపారు. సంస్థ పరిధిలో నిరంతర విద్యుత్ అందించేందుకు 627 కిలోమీటర్ల 33 కేవీ లైన్లు, 53 సబ్‌స్టేషన్లు, 86 కెపాసిటర్ బ్యాంక్స్, 5 ఎంవీఐ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను 12 ఎంవీఐలుగా మార్చామని అన్నారు వ్యవసాయ రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి పట్టుదలతో ఉన్నాడని అన్నారు. తెలంగాణ వస్తే ఏమొచ్చింది అనే వారు రేపు మనం ప్రారంభించ బోతున్న 24 గంటల కరెంటు సరఫరాను చూసి సోయి తెచ్చు కోవాలని హితువుపలికారు. సమీక్షలో సీఎండీతో పాటు డైరెక్టర్లు నర్సింగారావు, వెంకటేశ్వర్ రావు, సీజీఎంలు సంధ్యారాణి, అశోక్‌కుమార్, సదర్‌లాల్, నగేశ్, మోహన్ రావు, మధుసూదన్, జీఎంలు గౌతంరెడ్డి, సుదర్శన్, వరంగల్, భూపాలపల్లి, మహబుబాబాద్, జనగాం ఎస్ఈలు శివరాం, నరేశ్, గుట్టా, మల్లికార్జున్ టెక్నికల్ డీఈ అమర్‌నాథ్ పాల్గొన్నారు.

పోలీస్‌శాఖలో పదోన్నతుల పండుగ

- తెలంగాణ ప్రభుత్వంలో నెరవేరిన కల
- రోజుకో స్థాయి అధికారికి తీపి కబురు
- ఎస్సైగా 6 ఏళ్ల సర్వీస్‌కే సీఐగా పదోన్నతి
- నేడో రేపో కానిస్టేబుళ్లకు కూడా హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతులు

నయీంనగర్ : పోలీస్ శాఖలో ఎప్పుడూ లేనంత స్పీడ్‌గా పదోన్నతుల వరిస్తున్నాయి. శాఖలో అడుగుపెట్టినప్పటి నుంచి కొన్నేళ్లుగా అదే స్థాయికి పరిమితమైపోయిన వారంతా తెలంగాణ ప్రభుత్వం చొరవతో ఉన్నత పదవుల్లోకి వెళ్తున్నారు. గత ప్రభుత్వాల్లో పోలీస్ కొలువులోకి కానిస్టేబుల్‌గా అడుగుపెట్టిన వారు కానిస్టేబుల్‌గానే పదవీ విరమణ పొందిన సందర్భాలు అనేకం. పదోన్నతులు పొందకుండా స్టార్స్ ధరించకుండానే వారి కలలు నీరుగారిపోయేది. పోలీస్‌శాఖలోకి వచ్చిన వారంతా యూనిఫామ్‌పై స్టార్‌లు ధరించాలనే అశ ఉంటుంది. హెడ్ కానిస్టేబుల్ ఒక స్టార్, ఏఎస్సై 2 స్టార్స్ కోసం, ఎస్సై 3 స్టార్స్ ఆపైగా ధరించాలని ఆశ పడుతుంటారు. వారు అనుకున్న కలలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేస్తూ వస్తోంది. విధి నిర్వహణలో శాఖాపరమైన శిక్షకు గురైన అధికారులు, సిబ్బంది తప్పులను క్లియర్ చేసి వారికి కూడా పదోన్నతులు కల్పించి ఒత్తిడిని దూరం చేసింది తెలంగాణ ప్రభుత్వం. హోదాలతో పాటు, వేతనాలు పెరగడంతో పోలీస్‌శాఖలో సంబురాలు జరుపుకుంటున్నారు. వారం రోజులుగా చూస్తే పోలీసుశాఖలో రోజుకో స్థాయి అధికారికి పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందిస్తోంది. కొత్త జిల్లాల ఏర్పాటుతో డివిజన్లు, సర్కిళ్లు, స్టేషన్లు పెరగడంతో ఆ ఖాళీలు పోలీస్ సిబ్బందికి బాగా కలిసొచ్చింది. హెడ్ కానిస్టేబుళ్లు ఏఎస్సైలుగా, ఏఎస్సైలు ఎస్సైలుగా, ఎస్సైలు సీఐలుగా పదోన్నతులు పొందారు. కొద్ది నెలల క్రితమే సీఐలు డీఎస్పీలుగా పదోన్నతి పొందారు.



సీఐగా పదోన్నతి పొందిన అధికారికి స్టార్ పెడుతున్న సీపీ

6 ఏళ్లకే సీఐలుగా..

గతంలో సీఐగా పదోన్నతి పొందాలంటే ఓ ఎస్సైకి సుమారు 15 ఏళ్ల సర్వీస్ పూర్తయితే గానీ సీఐ స్థానంలోకి రాకపోయేది. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనాపరంగా చేసిన సంస్కరణల్లో భాగంగా 6 ఏళ్లకే సీఐలుగా పదోన్నతులు పొందారు. వరంగల్ రీజియన్‌లోని 2009 బ్యాచ్‌కు చెందిన 72 మంది సీఐలు, 2007 బ్యాచ్ కన్వర్టెడ్ ఎస్సైలు, 2010 బ్యాచ్ ర్యాంకర్స్‌కు ఒకేసారి సీఐలుగా పదోన్నతులు కల్పిస్తూ అవకాశం కల్పించింది. మరికొద్ది కాలంలోనే ఇంకొంతమందికి పదోన్నతి కల్పించబోతున్నట్లు తెలుస్తోంది. ఒకేసారి 100 మందికి సీఐలుగా పదోన్నతులు కల్పించడం ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయమని పోలీస్ అధికారులు పేర్కొనడం విశేషం.

హోంగార్డులను మరవని ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేవలం పోలీసులకే ప్రాధాన్యం కాకుండా వారితో పాటు సమానంగా విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డులను సైతం గుర్తించింది. రూ.12వేల వేతనం నుంచి రూ.20 వేలకు పెంచి కానిస్టేబుళ్లకు కల్పించే అన్ని సౌకర్యాలను కల్పించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో హోంగార్డులు ఆనందంగా ఉండి ప్రతి రోజు తెలంగాణ ప్రభుత్వాన్ని కీర్తిస్తున్నారు. నేడోరేపో కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించడానికి పోలీస్‌శాఖ సన్నాహాలు చేస్తోంది. తాజాగా 1984, 85, 87, 89 బ్యాచ్‌కు చెందిన 74 మంది హెడ్‌కానిస్టేబుళ్లను ఏఎస్సైలుగా, కమిషరేట్‌లో ఆరుగురు, రీజియన్‌లో 27 మంది ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి కల్పించింది..

74 మంది ఎస్సైలకు సీఐలుగా పదోన్నతులు

నయీంనగర్: వరంగల్ రిజియన్‌లో పని చేస్తున్న 2007 బ్యాచ్‌కు చెందిన 28 మంది ఎస్సైలకు రెండు రోజుల క్రితమే సీఐలుగా పదోన్నతి కల్పించగా తాజాగా శనివారం 2009, 2010 బ్యాచ్‌కు చెందిన ర్యాంకర్స్ ఎస్సైలను కలిపి మొత్తం 74 మందికి సీఐలుగా పదోన్నతి కల్పిస్తూ నార్త్ జోన్ ఐజీ నాగిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో 14మందిని కమిషనరేట్‌లో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వారిలో దయాకర్ (రైల్వే), సంజయ్ (సిద్దిపేట), వేణుమాధవ్ (సీఐడీ), కుమారస్వామి (పిటిసి వరంగల్), వెంకట్రాం (హన్మకొండ), అడవెల్లి శ్రీనివాస్ (సిఐడి), దండుగుల రవి రాజ్ (ఇంతేజార్‌గంజ్), రామకృష్ణ (ట్రాన్స్‌కో), ఎండీ సాదుల్లాబాబా (వరంగల్), దేవనపెల్లి విశ్వేశ్వర్ (హన్మకొండ ట్రాఫిక్), కొండ్రు సుజాత (డబ్ల్యూపీఎస్), డీ మల్లేశ్ (సిఐడి), రాఘువేందర్, ఎండీ హన్నన్ ఉన్నారు.

ప్రభుత్వ చొరవతోనే సాధ్యమైంది
దండుగుల రవిరాజు, 2009 బ్యాచ్ ఎస్సై



రాష్ట్ర ప్రభుత్వ సంస్కరణల వల్లే పదోన్నతులు వచ్చాయి. గతంలో ఎస్సైలుగా పని చేసిన వారంతా పదోన్నతుల కోసం వేచిచూశారు. జిల్లాలు ఏర్పాటుతో మాకు పదోన్నతి సులువైంది. 6 ఏళ్ల కాలంలోనే సీఐ పదోన్నతి కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు.

మా సేవలను గుర్తించింది...
నూనవత్ వెంకట్రావ్ 2010 బ్యాచ్ ఎస్సై



1983లో సర్వీస్‌లోకి వచ్చినప్పటి నుంచి నిస్వార్థంతో విధులు నిర్వర్తించాను. 2010లో ఎస్సైగా పదోన్నతిపై ఖమ్మం జిల్లాలో పని చేసి ప్రస్తుతం హన్మకొండలో చేస్తున్నాను. ఇంకా నాలుగన్నరేళ్ల సర్వీస్ ఉంది. ప్రజల భద్రత కోసం కష్టపడి పని చేస్తాను. మా స్వగ్రామం రూరల్ జిల్లాలోని దుగ్గొండి మండలం పీజీ తండా.

ఆనందంగా ఉంది..
నార్థన్ కేయూసీ. 1987 బ్యాచ్ కానిస్టేబుల్



ఏఎస్సైగా పదోన్నతి పొందడం ఆనందంగా ఉంది. 2012 లో హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించింది. ఐదేళ్లలోనే రాష్ట్ర ప్రభుత్వం ఏఎస్సైగా మళ్లీ పదోన్నతి ఆవకాశం కల్పించింది. నేను కమిషనరేట్‌లోని జఫర్‌ఘడ్, మామునూర్, వర్ధన్నపేట, హన్మకొండ పీఎస్‌లలో విధులు నిర్వర్తించాను.

రోస్టర్ విధానంతో పదోన్నతి లభించింది
మన్నె ప్రభాకర్, ఏఎస్సై



1989 బ్యాచ్‌కు చెందిన నాకు రోస్టర్ విధానంలో పదోన్నతి లభించింది. పదోన్నతి జాబితాల్లో నాకన్నా ఐదేళ్లు సీనియర్స్ కూడా ఉన్నారు. ఎస్టీ కేటగిరీలో నాకు లభించింది. ప్రస్తుతం ట్రాఫిక్‌లో విధులు నిర్వర్తిస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వంలో పోలీసుల పదోన్నతులు, వారి యోగక్షేమాలు పట్టించుకుంటున్న సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కోస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ -నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల–సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM
ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00



సట్టా నిర్వహకులను అరెస్టు చూపుతున్న సీఐ నందిరాం30 02ఎఫ్:

సట్టా నిర్వాహకుల అరెస్ట్

ఖిలావరంగల్, డిసెంబర్ 30: సట్టా నిర్వహకులపై మిల్స్‌కాలనీ పోలీసులు శనివారం కొరడా ఝుళిపించారు. మిల్స్‌కాలనీ సీఐ నందిరాం కథనం ప్రకారం.. కరీమాబాద్ నానామియాతోటలోని బాలాజీ అనే వ్యక్తి ఇంట్లో సట్టా నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో 12 మందిని అదుపులోకి తీసుకొని, రూ.25,800లు నగదు, 8 మొబైల్ ఫోన్లు, రెండు బైక్‌లు, సట్టా చీటీలను స్వాధీనం పరుచుకున్నట్లు వివరించారు. అనంతరం వారిపై కేసులు నమోదు చేశామని సీఐ తెలిపారు.

వరుస దొంగతనాల కలకలం

రెడ్డికాలనీ, డిసెంబర్ 30: వరస దొంగతనాలతో రెడ్డికాలనీ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మాటలతో మభ్యపెట్టి సారీ సెంటర్‌లో చీరెలు దొంగిలించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు అరుణ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సయంలో రెడ్డికాలనీ యూనివర్సిటీ రోడ్ వికాస్ హైస్కూల్ ఎదురుగా ఉన్న సంగీత్ సారీసెంటర్‌కు ఇద్దరు మహిళలతో ఒకతను చీరెలు కొనుగోలుచేసేందుకు వచ్చాడని తెలిపారు. మాటలతో మభ్యపెట్టి 40 చీరెల వరకు దొంగలించారని, వాటి విలువ సుమారు రూ. 2 లక్షలు వరకు ఉంటుందని వెల్లడించారు. ఈ ఘటనపై హన్మకొండ పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇదిలా ఉండగా ఇదే షాపు పక్కన ఉన్న ఉజ్వల కంగన్‌హాల్‌లో చోరీ జరిగింది. నిర్వాహకురాలు శివజ్యోతి, మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం.. నవంబర్ 8న ఉదయం కంగన్‌హాల్ తీసిన శివజ్యోతి ఎప్పటిలాగానే హ్యాండ్‌బ్యాగ్ కౌంటర్ కింద పెట్టింది. మధ్యాహ్నం భోజనానికి వెళ్దామని చూసేసరికి హ్యాండ్‌బ్యాగ్ కనిపించలేదన్నారు. హ్యాండ్‌బ్యాగ్‌లో రెండున్నర తులాల బంగారు నల్లపూసల గొలుసు, రూ.34 వేల నగదు ఉన్నట్లు తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

'నిమ్మకాయ' చిత్రం పోస్టర్ ఆవిష్కరణ

నయీంనగర్, డిసెందర్30 : వరంగల్ కేంద్రంగా రూపుదిద్దుకున్న నిమ్మకాయ చిత్రం పోస్టర్‌ను ఎమ్మెల్మే వినయ్‌భాస్కర్ శనివారం పోచమ్మకుంటలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా మూవీ ప్రోమోను వీక్షించి, ఓ పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సినిమా రంగం ఓరుగల్లుపై దృష్టి సారించందని వెల్లడించారు. మరిన్ని చిన్న సినిమాలు ఓరుగల్లు వేదికగా విడుదలై యువతలోని నైపుణ్యం బయటికి రావాలని కోరారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ మర్రి యాదవ్‌రెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి, సతీష్, జర్నలిస్టు నాయకులు గుంటిపల్లి వెంకట్, బొంత రాజ్‌కుమార్, మూవీ డైరెక్టర్ తీగారపు రాజ్‌కుమార్, సహాయ దర్శకుడు మోహన్, చాయగ్రహకుడు శ్రవన్, సంగీత దర్శకుడు ప్రశాంత్ నటులు శ్రావణ్, విజయం, సుభాశ్, పాల్గొన్నారు.

'అడ్తి లైసెన్స్ రెన్యువల్ చేయాలి'

కాశీబుగ్గ డిసెంబర్30: వ్యవసాయ మార్కెట్ పరిధిలోని అడ్తివ్యాపారుల లైసెన్స్‌ను పాత పద్ధతి ప్రకారమే రెన్యువల్ చేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కటకం పెంటయ్య కోరారు. శనివారం మార్కెట్ పరిధిలో అడ్తివ్యాపారులు జీవో నంబర్ 58ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం చైర్మన్ ధర్మరాజును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త జీవో ప్రకారం రెన్యువల్‌కు రూ.10లక్షలు బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాలంటే వ్యాపారులకు కష్టమవుతుందని వెల్లడించారు. గతంలో చేసినట్టుగా రూ. 20వేలతోనే రెన్యువల్ చేయాలని విజ్ఞాప్తి చేశారు. కార్యక్రమంలో చాంబర్ ఉపాధ్యక్షుడు దుగ్యాల గోపాల్‌రావు, సంయుక్త కార్యదర్శి కంది రవీందర్‌రెడ్డి, కోశాధికారి నాగమల్ల పూర్ణచందర్‌రావు, సభ్యులు కట్కూరి శ్రీమన్నారాయణ, సంపత్, తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, అడ్తి సెక్షన్ అధ్యక్ష, కార్యదర్శులు రాయిశెట్టి సత్యనారాయణ, సంపత్ వివిధ సెక్షన్ల అధ్యక్ష, కార్యదర్శులు, అడ్తివ్యాపారులు పాల్గొన్నారు.


ముగ్గులు వేస్తున్న జీడబ్ల్యూఎంసీ సిబ్బంది

చెత్త స్థలాల్లో అందమైన ముగ్గులు

కరీమాబాద్, డిసెంబర్30: అండర్‌రైల్వేగేట్ ప్రాంతంలోని పలు డివిజన్లలో ప్రజలు చెత్త వేస్తున్న చోట వరంగల్ మహా నగరపాలక సంస్థ సిబ్బంది ముగ్గులు వేసే కార్యక్రమాన్ని చేపట్టింది. దీంతో ప్రజలు అక్కడ చెత్తను వేయడం లేదు. శనివారం బొమ్మలగుడి నుంచి జన్మభూమి జంక్షన్‌కు వెళ్లే దారిలో ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా సానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ ప్రజలు చెత్తను వేసే చోట ముగ్గులు వేయడంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. త్వరలో మరిన్ని చోట్ల ముగ్గులు వేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జవాను శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

కరీమాబాద్,డిసెంబర్30: 23వ డివిజన్ ఎస్‌ఆర్‌ఆర్‌తోటలోని సీఆర్ నగర్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ కత్తెరశాల వేణుగోపాల్, వరంగల్ మహానగరపాలక సంస్థ అధికారులు శనివారం పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెలిదె శివమూర్తి, పరదేశి రాజేష్ పాల్గొన్నారు.

టీజీఏ జిల్లా కార్యదర్శిగా ప్రసన్నకుమార్

కాశీబుగ్గ డిసెంబర్30: నగరంలోని కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన రౌతు ప్రసన్నకుమారను తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అర్బన్ జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కందడి సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. టీఆర్‌ఎస్‌కు అనుబంధ సంఘమైన టీజీఏలో కొంత కాలంగా కష్టపడి పని చేసినందుకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు మర్రి యాదవరెడ్డి, మోటె చిరంజీవికి కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధురాలి మృతి

కమలాపూర్ : మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన కొలిపాక రాజమ్మ (70) అనే వృద్ధురాలు వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై నాగబాబు శనివారం తెలిపారు. వయస్సు మీద పడి, ఆరోగ్యం క్షీణించడంతో జీవితంపై విరక్తి చెందిన రాజమ్మ పురుగుల మందు తాగిందన్నారు. చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందినట్లు చెప్పారు. మృతురాలి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

నగరంలో ప్రశాంతంగా ధర్నా

వరంగల్ చౌరస్తా : రాజమండ్రి ఘటనకు నిరసనగా మండిబజార్‌లో ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఎండీ సాధిక్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మతసామరస్యానికి భంగం కలిగించి, ప్రజల మధ్యలో మత విద్వేషాలను రగిలించడం కోసం కొన్ని మతతత్వశక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంఎస్ ముజాహిద్, మహ్మద్ యూసుఫ్ ఖాద్రి, మహ్మద్ జాఫర్, మోలానా ఫసియోద్దీన్, ఖాస్వీ, మోలానా షాఆలం, మహ్మద్ జీబీర్, ఫసీబాయ్, ఇంతియాజ్, సైఫ్‌సాజిద్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రనీల్‌కు ఘనస్వాగతం

భీమదేవరపల్లి: హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ కుమారుడు ఇంద్రనీల్‌కు టీఆర్‌ఎస్ పార్టీనాయకులు ఘనస్వాగతం పలికారు. మండలంలోని ములుకనూరుకు వచ్చిన ఇంద్రనీల్‌కు టీఆర్‌ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు వంగ రవి, నాయకులు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కొత్తకొండ ఆలయ చైర్మన్ మార్పాటి మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు శర్పొద్దీన్, వంగ రవి, ఎంపీటీసీ జయంత్, నాయకులు సురేందర్, లాజరస్, సత్యలక్ష్మి, సురేందర్‌రెడ్డి, రమేశ్, వినయ్, రమేశ్, అశోక్, యూసుఫ్ పాల్గొన్నారు.


ఇంద్రనీల్‌కు శాలువా కప్పుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

ఎల్కతుర్తి: మండలంలోని పెంచికల్‌పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఆర్టీసీ డ్రైవర్ మైస శంకర్ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. వారం రోజుల క్రితం బస్సు నడుపుతున్న క్రమంలో శంకర్‌కు గుండెపోటు రాగా, బస్సులోని ప్రయాణికులు బస్సును అదుపు చేసి అతన్ని దవాఖానకు తీసుకెళ్లారు. కుటుంబసభ్యులు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స అందిస్తున్న క్రమంలోనే శనివారం ఉదయం మరోసారి గుండెపోటు రావడంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆర్టీసీ డిపో మేనేజర్ ధరంసింగ్, తోటి ఆర్టీసీ డ్రైవర్లు పెంచికల్‌పేటకు చేరుకొని శంకర్ మృతదేహానికి నివాళులులర్పించారు. మృతుడికి భార్య జ్యోతితో పాటు కుమారుడు, కూతురు ఉన్నారు.


శంకర్ మృతదేహం

వీడ్కోలుకు వేళాయె..



- కొత్త సంవత్సరం వేడుకలకు సర్వం సిద్ధం
- బేకరీల్లో సిద్ధమవుతున్న కేక్‌లు..
- బిర్యానీ సెంటర్లు బిజీబిజీ
- పోటాపోటీగా ఆఫర్లు

రెడ్డికాలనీ/ సిద్ధార్థనగర్, డిసెంబర్ 30: డిసెంబర్ 31 వచ్చేసింది. మరికొద్ది గంటల్లో నూతన ఆంగ్ల సంవత్సరాది కళ్ల ముందుకు రానుంది. 2017కు వీడ్కోలు, 2018కు స్వాగతం పలికేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధమవుతున్నారు. కుర్రకారును ఉర్రూతలూగించడానికి మినీ ఫంక్షన్ హాల్స్, హోటళ్లు, దాబాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వరంగల్ నగరమంతా సందడి మొదలైంది.

ముందస్తు ప్రణాళిక..

2017కు వీడ్కోలు పలికేందుకు యువత ముందస్తు ప్రణాళిక రూపొందిస్తున్నారు. సండే కలిసి రావడంతో హ్యాలీడే జాలీగా ఎంజాయ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. వాట్సప్ గ్రూపు ద్వారా ముందుగానే పార్టీ షెడ్యూల్‌తో పాటు స్పాట్ డిసైడ్ చేస్తున్నారు. అల్కహాల్ తీసుకోని వారికి ప్రత్యేకించి కూల్‌డ్రింక్స్‌తో కంపెనీ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

చక్కని స్పాట్‌కు వెతుకులాట..!

నగరంలోని పలు హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, దాబాలు పార్టీ కల్చర్‌కు వేదికగా మారాయి. వీడ్కోలకు చీర్స్ కొట్టాల్సినవారు. ఆల్కహాల్, నాన్‌ఆల్కహాల్‌తో పార్టీలను ఎంజాయ్ చేసేవారు చక్కని స్పాట్ కోసం వెతుకులాడుతున్నారు. దీంతో బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్లు, దాబాలు థర్టీఫస్ట్ నైట్ కళకళలాడనున్నాయి.

మార్కెట్లో మందగించిన కొనుగోళ్లు..

సెల్‌ఫోన్లు, ఈ-మెయిల్స్, వాట్సప్ అందుబాటులో రావడంతో గ్రీటింగ్‌కార్డులు, డైరీలు, క్యాలెండర్ల విక్రయాలు తగ్గాయి. పలు దుకాణాల్లో గతంలో ఈనెల మూడో వారం నుంచే ఈ సందడి అధికంగా ఉండేది. ప్రస్తుతం నూతన సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో వీటి కొనుగోళ్లు మందగించాయి. ఐదేళ్ల క్రితం రూ.20 వేల వరకూ బిజినెస్ చేసేవారమని, ప్రస్తుతం రూ.5 వేల వ్యాపారం జరగడం కష్టమని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం క్యాలెండర్లకే డిమాండ్ ఉంది. దీని తర్వాత డైరీలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

స్వీట్.. కేక్‌లు

ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని స్వీట్లతో నోరు తీపి చేసుకుంటే ఏడాదంతా జీవితం సాఫీగా సాగుతుందని నమ్మకం. యువత అభిరుచులకు తగ్గట్టుగా వ్యాపారులు స్వీట్లు, కేకులు తయారు చేస్తున్నారు. బేకరీ యజమానులకు ఇప్పటికే ఆర్డర్లు ఇస్తుండగా, వినియోగదారులను ఆకట్టుకునేందుకు సదరు యజమానులు ఆఫర్లు ప్రకటిస్తున్నారు. సాధారణంగా కిలో కేక్ రూ. 150 నుంచి రూ.200 వరకు ఉంటుంది. ఈ ఏడాది కేక్‌ల ధరలు స్వల్పంగా పెరిగాయి. నగర వాసులను ఆకట్టుకునేందుకు వివిధ బేకరీల్లో కేక్‌లకు కొనుగోలు చేస్తే కూల్‌డ్రింక్స్ ఫ్రీగా ఇస్తామని ఆఫర్లు ప్రకటించారు. బేకరీలను అందంగా అలంకరించారు.



నగరంలో సందడి..

నూతన సంవత్సరం సందర్భంగా ఇళ్లు, వ్యాపార, వాణిజ్య సంస్థలను ముస్తాబు చేస్తున్నారు. రంగురంగుల బెలూన్లను కడుతున్నారు. విద్యుత్ దీపాలను అమర్చి కొత్త శోభను తెస్తున్నారు. ఇళ్ల ముందు ముగ్గులు వేసేందుకు రంగులను కొనుగోలు చేస్తున్నారు. దీంతో నగరంలో సందడి కనిపిస్తోంది.



బిజీబిజీగా బిర్యానీ పాయింట్లు..

ఫ్యామిలి ప్యాక్ రూ. 350 నుంచి ఉంది. నిర్వాహకులు రూ. 400 నుంచి రూ. 450 వరకు పెంచారు. కొన్ని చోట్ల దమ్కా బిర్యాని రూ. 150నుంచి రూ. 180 రూపాయలు ఉండగా దీనిని ఇప్పుడు రూ. 140నుంచి ప్రారంభిస్తున్నారు. ఒక్కో పాయింట్ వద్ద ఒక్కో రేటు ఉంది. కొందరు నిర్వాహకులు పోటీ పడి ఆఫర్లను ప్రకటిస్తున్నారు. బిర్యానీతో పాటు కూల్‌డ్రింక్స్, గుడ్డు ఉచితమని ప్రకటిస్తున్నారు.

మితిమీరితే చర్యలు..

– గౌరోజు రాజేంద్రప్రసాద్, హన్మకొండ ఏసీపీ



నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. 31న అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరూ రోడ్లపై తిరగవద్దు. బైక్ సైలెన్సర్ మాడిఫైతో, ట్రిపుల్ రైటింగ్ చేస్తే చర్యలు తప్పవు. న్యూఇయర్ వేడుకలు ఇళ్లలోనే జరుపుకోవాలి. మద్యం తాగి రోడ్లపైకి వస్తే చర్యలు తీసుకుంటాం. రాత్రి పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుంది.

వ్యసనాలను పాతరేయండి..

- 'న్యూ' ఇయర్‌ని ఆహ్వానించండి
- మద్యం, స్మోకింగ్ ఆరోగ్యానికి అనర్థం
- డ్రంక్‌అండ్ డ్రైవ్, అతివేగం వద్దు
- పట్టుదలతో పనులు పూర్తిచేయండి

మద్యం మత్తు వీడండి..

మొదట్లో ఫ్రెండ్స్‌ను చూసో.. ఇంకెవరినో చూసో మద్యం అలవాటు మొదలవుతుంది. ఒక్క పెగ్, బీర్‌తో ప్రారంభమవుతుంది. క్వార్టర్, ఆఫ్ లేదంటే ఐదారు బీర్లకు పెరుగుతుంది. తర్వాత బానిసలుగా మారుస్తుంది. మద్యం అతిగా తీసుకునే వారిలో త్వరగానే లీవర్ పాడవుతుంది. మూర్ఛ, గుండె, లైంగికలోపం, వైకల్యం తదితర వ్యాధులు వస్తాయి. ఏదో ఓ సందర్భంలో మద్యం మానేయాలనుకుంటారు. దానికి డిసెంబర్ 31ని వేదిక చేసుకుని వ్యసనానికి బై బై చెప్పండి.

అతివేగం.. ప్రమాదాలకు కారణం

బైక్, కారు.. వాహనమేదైనా అతి వేగం చాలా ప్రమాదకరం. బైక్‌ల మీద వెళ్తున్న వారు హెల్మెట్ పెట్టుకోవడం లేదు. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వాడడం లేదు. మద్యం తాగి, వాహనాలు నడిపి, జరిమానా కట్టిన వారెందరో ఉన్నారు. జైలు శిక్షలు, లైసెన్స్ రద్దు చేయడం, కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తున్నా కొందరు మారడం లేదు. మద్యం తాగి వాహనాలు నడిపితే మనతో పాటు పక్క వారికీ ప్రమాదమే. ఇకనైనా హెల్మెట్ ధరించండి. వాహనాల వేగం తగ్గించండి. సమయానికంటే ముందే బయల్దేని, నిదానంగా, భద్రంగా గమ్యం చేరండి. మద్యం తాగాల్సి వస్తే వాహనాలు నడపకండి. వాహనం నడుపుతూ, రోడ్డు మీద నడుస్తూ ఫోన్‌లో మాట్లాడడం, చాటింగ్‌లు చేయడం మానుకోండి. వాహనాన్ని నడిపే సమయంలో ఏదైనా ముఖ్యమైన ఫోన్ కాల్ వస్తే పక్కకు ఆపి మాట్లాడండి. ఒక్క నిమిషయం సమయం కేటాయిస్తే పోయేదేమీ ఉండదు. ఇయర్‌ఫోన్స్ వాడకండి. ప్రాణాలను కాపాడుకోండి.

కోపం వద్దు..

తన కోపమే తనకు శత్రువు. చిన్న చిన్న విషయాలకే కోపాల్ని తెచ్చుకుని ఎదుటి వారిపై అరవకండి. కోపం సమాజంలో మనల్ని చులకన చేస్తుంది. లేనిపోని గొడవలకు దారి తీస్తుంది. కోపం వచ్చినప్పుడు 5 నిమిషాలు ఓపికగా కోపాన్ని నియంత్రించుకోగలిగితే అంతా సర్దుకుంటుంది. చిన్న చిన్న సమస్యలకే కుంగిపోకుండా సానుకూల దృక్పథం అలవర్చుకోండి. పుస్తక పఠనం, యోగాతో ఒత్తిడిని జయించాలి. వీలైనంత సమయం ఆత్మీయులకు కేటాయించాలి.

పట్టుదలే ముఖ్యం..

ఏ పని చేయాలన్నా పట్టుదలే ముఖ్యం. అంతకు మించి ప్రణాళిక అవసరం. ఏదైనా ఒక నిర్ణయం తీసుకునే ముందు దాని సాధ్యాసాధ్యాలను ఆలోచించుకోవాలి. మనతో సాధ్యం కానిది ఏమీ లేదు. చిత్తశుద్ధి, ప్రయత్నం తప్ప. మనం ఒక లక్ష్యంతో ఏ రోజు పని ప్రారంభించినా, వ్యసనాలను వదిలేసినా కచ్చితంగా అందులో విజయం సాధిస్తాం. కొత్త ఏడాది నుంచి డైరీ రాయడం మొదలుపెట్టండి. అనవసర ఖర్చులు తగ్గించుకోండి. బాగా చదవండి. లక్ష్యం ఏర్పాటు చేసుకుని పట్టుదలతో గమ్యాన్ని చేరండి. కొత్త సంవత్సరంలో కొంగొత్త లక్ష్యాలతో ముందుకెళ్లండి. ప్రతీ ఏడాదీ మన గెలుపులో ఒక్కో మెట్టుగా కావాలని ఆశిస్తూ..



కొన్ని వ్యసనాలు తాత్కాలిక సంతోషం, ఫ్యాషన్ కోసం ప్రారంభమవుతాయి. పోనుపోను అలవాట్లుగా మారి, ఆరోగ్య పరంగా, ఆర్థికంగా ఇబ్బంది పెడతాయి. ఏ అలవాటైనా మనకు బానిసగా ఉండాలే తప్ప, వాటికి మనం బానిస కావొద్దు. పాత అలవాట్లకు 2017 సంవత్సరంలో పాతరేయండి. 2018కి నూతన నిర్ణయాలు, ఆలోచనలతో ముందుకెళ్లండి.

- ఎల్కతుర్తి విలేకరి



వ్యాయామం తప్పని సరి..

ఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదు! ఏదైనా అనారోగ్యం వచ్చినప్పుడో, శరీరంపై ధ్యాస పెరిగినప్పుడో వ్యాయామం గుర్తుకు వస్తుంది. లేదంటే తమ అభిమాన హీరోలు, క్రీడాకారులను చూసో వాకింగ్‌కో, జిమ్‌కో వెళ్లాలనుకుంటారు. కానీ, చాలా మంది బద్ధకంతో ప్రతి రోజూ వాయిదా వేస్తూ ముసుగు తన్ని పడుకుంటున్నారు. ఇకనైనా మారండి. సమయానికి పడుకోండి. ఉదయమే లేవండి. రోజుకు అరగంటయినా తప్పక వ్యాయామం చేయండి.

'పొగ'కు దూరంగా ఉండండి

యువత మందు లాగానే స్మోకింగ్‌కు అలవాటు పడుతున్నారు. తెలిసీతెలియని వయసులో సిగరెట్లు తాగుతున్నారు. మొదట్లో రోజుకు ఒకటి రెండు తాగినా, కొద్ది రోజుల్లోనే చైన్ స్మోకర్లుగా మారుతున్నారు. ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు. పొగ తాగితే ఊపిరితిత్తులు, నోటి క్యాన్స, గుండె వ్యాధులు సంక్రమిస్తాయి. ధూమపానంతో నపుంసకత్వం వస్తుందని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. అంబర్లు, గుట్కాలు, పాన్‌పరాగ్‌లతో గొంతు, జీర్ణాశయ వ్యాధులు వస్తాయి. గుట్కా తిని ఉమ్మివేస్తే పరిసరాలు అపరిశుభ్రంగా మారుతాయి. ఈ అలవాట్లు మనతో పాటు మన చుట్టూ ఉన్న వారికీ ఇబ్బంది కలిగించేవే. ఇకనైనా సిగరెట్, పాన్, గుట్కాలు మానేయండి. ఆరోగ్యాలను కాపాడుకోండి.



బాని'సెల్లు' కాకండి..

ఫోన్లకు యువత నయాబానిసలుగా మారుతున్నారు. పిల్లల నుంచి పెద్దల దాకా అందరూ ఫోన్‌లో సోది పెడుతూనే ఉన్నారు. సోషల్ మీడియాకు అంకితమవుతున్నారు. రాత్రి ఆలస్యంగా పడుకుని ఉదయం లేటుగా లేస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నో పనులను వాయిదా వేస్తున్నారు. మానసిక రుగ్మలతోపాటు ఎన్నో రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. టైంపాస్ చేస్తూనో, సినిమాలు చూస్తూనో, గేమ్‌లు ఆడుతూనో ఏ అర్ధరాత్రికో పడుకుంటున్నారు. ఉదయమే లేచేందుకు అలారం పెట్టుకుంటున్నారు. ఏ ఎనిమిది గంటలకో, తొమ్మిది గంటలకో లేస్తూ విలువైన కాలాన్ని వృథా చేస్తున్నారు.



ఎంఈవో అక్రమాలపై విచారణ

- విద్యాధికారిపై డీటీఎఫ్ నాయకుల ఫిర్యాదు
- నిధులు కాజేశాడని ఆరోపణ
- రికార్డులను పరిశీలించిన డిప్యూటీ డీఈవో భిక్షపతి

ఎల్కతుర్తి: మండల విద్యాధికారి ఈసరి రవీందర్ అవినీతి అక్రమాలపై డీటీఎఫ్ నాయకుల ఫిర్యాదు మేరకు డిప్యూటీ డీఈవో భిక్షపతి శనివారం విచారణ చేపట్టారు. 2014-15, 2015-16 సంవత్సరాని కిగాను ఎమ్మార్సీ నిధులు రూ.లక్షా 60వేలను ఎంఈవో ఎలాంటి బిల్లులు లేకుండా దుర్వినియోగం చేశారని డీటీఎఫ్ నాయకులు సారంగపాణి, థామస్, ప్రభాకర్ ఆర్జేడీకి ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలోనే ఆర్‌వీఎం అధికారి సత్యప్రకాష్ విచారణ చేపట్టారు. అయినప్పటికీ ఎంఈవోపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో డీటీఎఫ్ నాయకులు మరోసారి ఆర్జేడీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్జేడీ సూచన మేరకు డిప్యూటీ డీఈవో భిక్షపతి ఎమ్మార్సీలో విచారణ చేపట్టి రికార్డులను తనిఖీ చేశారు. ముఖ్యంగా టాయిలెట్లను శుభ్రపరిచేందుకు స్కావెంజర్‌ను నియమించకుండానే తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించి నిధులు కాజేశాడని, ఎమ్మార్సీలో ఎలాంటి వార్తపత్రికలు తెప్పించకుండానే బిల్లులు సృష్టించారని, 2016-16లో ప్రింటర్, కీబోర్డులు, మౌస్, మోడెం కొనుగోలు చేసినట్లు చూపించారని, కానీ ఇందులో ఒక ప్రింటర్ మాత్రమే ఉందని, మిగితా వాటికి బిల్లులు సృష్టించి నిధుల దుర్వినియోగం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు హెచ్‌ఎంల సమావేశాల కోసం రూ. 16వేలు ఖర్చు చేసినట్లు చూపించారని డీటీఎఫ్ నాయకులు విచారణలో తెలిపారు. విద్యార్థుల దుస్తుల కొనుగోళ్లలోనూ అవినీతి చేశారని ఆరోపించారు. ఈ మేరకు ఎంఈవోపై శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సస్పెండ్ చేసి నిధుల రికవరీ చేయాలని డీటీఎఫ్ నాయకులు థామస్, సారంగపాణి, ప్రభాకర్, అంబేద్కర్ సంఘం నాయకుడు జూపాక జడ్సన్‌లు డిప్యూటీ డీఈవోకు వినతిపత్రాన్ని సమర్పించారు.



విచారణ చేస్తున్న డిప్యూటీ డీఈఓ భిక్షపతి

హత్య కేసులో నిందితుల అరెస్టు

ఎల్కతుర్తి: హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. కమలాపూర్ మండలంలోని వంగపల్లి వంతెనపై సెప్టెంబర్ 18న కరీంనగర్ సప్తగిరి కాలనీకి చెందిన ముదుగంటి బోజిరెడ్డి అనే వ్యక్తి హత్య జరిగింది. ఈ కేసులో పరారీలో ఉన్న నిందితులు దిడ్డి కొండల్, మడికొండ ప్రవీణ్, కంకణాల రాజు అలియాస్ రాజుకుమార్‌లను అరెస్టు చేసినట్లు ఎల్కతుర్తి సీఐ కల్వకుంట్ల సతీష్‌చందర్‌రావు తెలిపారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుల అరెస్టును చూపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన సుధాకర్ రెడ్డి తన రెండో కూతురు సుజాతను బోజిరెడ్డి అనే వ్యక్తికి ఇచ్చి 2007లో పెళ్లి చేశాడు. బోజిరెడ్డి తాగుడుకు బానిసై శారీరకంగా, మానసికంగా భార్య సుజాతను వేధిస్తున్నాడు. ఈ క్రమంలో కొండల్ అనే డీసీఎం వ్యాన్ డ్రైవర్‌తో తన భర్తను చంపాలని భార్య సుజాత రూ. లక్షా 30వేలకు ఒప్పందం కుదుర్చుకుంది. పథకంలో భాగంగా సుజాత తన భర్తను మేడారం జాతరకు తీసుకువచ్చి తన తండ్రి సుధాకర్ రెడ్డికి ఫోన్ చేసి చెప్పింది. హత్య చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్న కొండల్ తన స్నేహితులైన పరకాలకు చెందిన మడికొండ ప్రవీణ్, చిట్యాల మండలం గోపాల్‌పూర్‌కు చెందిన కంకణాల రాజు అలియాస్ రాజుకుమార్‌తో కలిసి మేడారం వెళ్లాడు. బోజిరెడ్డికి మామ సుధాకర్ రెడ్డి మద్యం తాగించాడు. బోజిరెడ్డి మద్యం మత్తుకిలోకి వెళ్లగానే సదరు నిందితులు బోజిరెడ్డి తలపై రాడుతో కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే డీసీఎం వ్యాన్‌లో ఎక్కించుకుని వంగపల్లి వంతెనపైకి తీసుకువచ్చి బోజిరెడ్డిని హత్య చేసి వెళ్లిపోయారు. వంతెనపై మృతదేహం పడి ఉండడంతో పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. మృతుడి భార్య సుజాత, మామ సుధాకర్‌రెడ్డి మాట్లాడిన సెల్‌ఫోన్ మాటల ఆధారంగా పోలీసులు కేసును చేధించారు. దొరికిపోతామనే భయంతో తండ్రి కూతుళ్లు పోలీసులకు లొంగిపోయారు. వీరి అరెస్ట్‌ను ఈ నెల 27న కమలాపూర్‌లో పోలీసులు చూపించారు. హత్య చేసిన ముగ్గురు నిందితులు మాత్రం పరారీలో ఉన్నారు. ఎల్కతుర్తి సమీపంలో శనివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా నిందితులు పారిపోయే ప్రయత్నం చేసి పట్టుబడ్డారని సీఐ తెలిపారు.



నిందితుల అరెస్టు చూపుతున్న సీఐ సతీష్‌చందర్‌రావు

అంగన్‌వాడీలకు అవగాహన..

ధర్మసాగర్: ధర్మసాగర్, నారాయగిరి క్లస్టర్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు శనివారం మండల కేంద్రంలో 'పిల్లల వయస్సు, ఎత్తు, బరువు, పౌష్టికాహారం' అనే అంశాలపై క్లస్టర్ సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఇటీవలే ఢిల్లీలో సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి సావిత్రిబాయి పూలే అవార్డు అందుకున్న సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బత్తిని అనిత, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛకాలనీపై అవగాహన..

కాశీబుగ్గ: నగరంలోని 13వ డివిజన్ వివేకానంద కాలనీలో శనివారం కార్పొరేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛకాలనీపై అవగాహన సదస్సు నిర్వహించారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాలనీ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వేముల నాగరాజు, వెంకట్రాజ్యం, లింగమూర్తి, రవీందర్, రవీందర్, రంజిత్, అనిల్, దేవర రాజు, సురేష్, యుగేందర్ పాల్గొన్నారు.

విశ్వనాథ కాలనీలో..

ఖిలావరంగల్ : శంభునిపేట విశ్వనాథకాలనీలో శనివారం స్వచ్ఛ భారత్, స్వచ్ఛ కాలనీపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ బైరబోయిన దామోదర్ యాదవ్ పాల్గొని మాట్లాడారు.

తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటి ముందుకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అప్పగించాలని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కర్నె రవీందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ జవాన్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఇసుక క్వారీల్లో ముమ్మర తనిఖీలు

- 'నమస్తే' కథనంతో స్పందించిన అధికారులు
- నయా పద్ధతిలో ఇసుక వెలికితీత
- ఆశ్చర్యం వ్యక్తం చేసిన తహసీల్దార్

ఐనవోలు డిసెంబర్ 30 : మండలంలోని నందనం ఆకేరు వాగు, పరివాహక ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేయడంతో వ్యవసాయ భూములకు ముప్పు వాటిల్లుతోందని 'నమస్తే తెలంగాణ' 'యథేచ్ఛంగా ఇసుక రవాణా' శీర్షికన కథనం ప్రచురించింది. ఈ కథనానికి స్పందించిన తహసీల్దార్ మక్బూల్, ఎస్సై అశోక్‌కుమార్ రెవెన్యూ, పోలీసు సిబ్బందితో కలిసి ఇసుక క్వారీల్లో రెండో రోజు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో శనివారం ఆరు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లుగా ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు. అధికారులు వరుస తనిఖీలు చేపట్టడంతో ఇసుకను అక్రమంగా తరలించే వాహనాలు ఇండ్లకే పరిమితమయ్యాయి. దీంతో గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నయా పద్ధతిలో ఇసుక వెలికితీత..


ఆకేరు వాగు, పరివాహక ప్రాంతాల్లో తహసీల్దార్ మక్బూల్ తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో మట్టితో కూడిన ఇసుకను క్వారీల నుంచి తీసి, మోటార్ల ద్వారా మట్టిని కడిగి ఇసుకను వెలికి తీసే పద్ధతిని చూసి తహసీల్దార్ ఆశ్చర్యానికి గురయ్యారు.



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లను చూపిస్తున్న ఎస్సై అశోక్ కుమార్

'మన సంస్కృతిని కాపాడుకుందాం'

కాశీబుగ్గ : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి ముందుతరాల వారికి అందించే బాధ్యత మనందరిపై ఉందని లర్నర్స్‌ల్యాండ్ విద్యా సంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం అన్నారు. శనివారం ఎల్బీనగర్‌లోని లర్నర్స్‌ల్యాండ్ పాఠశాలలో రంగోలి పోటీలను నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో రంగు రంగుల ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో అమ్మాయిలు చక్కగా ముగ్గులు వేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయవచ్చన్నారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఝాన్సీ, ఇన్‌చార్జీలు వరలక్ష్మి, లక్ష్మి, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు ఎక్కువ సమయం ఏ పని చేయకుండా బద్ధకంగా గడుపుతారు. అనుకున్న పనులు వాయిదా వేసి విశ్రాంతి కోరుకుంటారు. నిర్ణయాలు తీసుకోవడంలో జాగ్రత్త అవసరం. అలాగే ఇతరుల వ్యవహారాల్లో ఓపిక అవసరం. గృహ సంబంధ లావాదేవీల్లో తొందరపాటు పనికి రాదు.

వృషభం : ఈ రోజు ఎక్కువ సమయం ఉల్లాసంగా గడుపుతారు. ఎక్కువ సమయం వ్యక్తిగత పనులకు కేటాయిస్తారు. కుటుంబ సభ్యులతో కలిసి రుచికరమైన భోజనాన్ని ఆస్వాదిస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. బంధుమిత్రులను కలుస్తారు.

మిథునం : ఈ రోజు కొత్త పనులు ప్రారంభించడానికి అంతగా అనుకూలమైన రోజు కాదు. చేపట్టిన పనులు కూడా మధ్యలో మానేయడం కానీ, వాయిదా వేయడం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. అనుకోని విధంగా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుంది. తొందరపడి మాట వల్ల బాధపడటం జరుగుతుంది.

కర్కాటకం : ఈ రోజు ఆర్థిక వ్యవహారాలకు అనుకూలంగా ఉంటుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు, ఒప్పందాలు పూర్తి చేస్తారు. పెట్టుబడుల్లో అజాగ్రత్త, తొందరపాటు పనికి రాదు. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ మీ శత్రువుల విషయంలో అజాగ్రత్తగా ఉండటం మంచిది కాదు. వారిపై ఒక కన్నేసి ఉంచండి.

సింహం : ఈ రోజు చేపట్టిన పనులు శ్రమతో పూర్తి చేయాల్సి వస్తుంది. పని ఒత్తిడి అధికంగా ఉండటం కారణంగా అలసటకు గురయ్యే అవకాశం ఉంటుంది. సరైన ఆహారం తగినంత విశ్రాంతి తీసుకోవడం మంచిది. ఆర్థిక లావాదేవీలకు అంతగా అనుకూలించే రోజు కాదు.

కన్య : మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. కొద్దికాలంగా ఇబ్బంది పెడుతున్న సమస్య ఒక కొలిక్కి వస్తుంది. ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు తిరిగి ప్రారంభమవుతాయి. రోజంతా ఉత్సాహంగా గడుపుతారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన చేస్తారు.

తుల : ఈ రోజు మీ ఆరోగ్యం బాగుంటుంది. కొద్దికాలంగా ఇబ్బంది పెడుతున్న ఆరోగ్య సమస్య తగ్గుముఖం పడుతుంది. వృత్తి పరంగా ఒక శుభవార్త వింటారు. కుటుంబ సభ్యులతో కలిసి రోజంతా ఆనందంగా గడుపుతారు. జీవిత భాగస్వామి సహాయం లభిస్తుంది.

వృశ్చికం : ఈ రోజు మీ వృత్తి విషయంలో అనుకూల మైన మార్పు చోటు చేసుకోవడం కానీ, అనుకూలమైన వార్త వినడం కానీ జరుగుతుంది. విదేశీ సంబంధ వ్యవహారాలు పూర్తవుతాయి. గృహ సంబంధ ఒప్పందాలు పూర్తి చేయగలుగుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

ధనుస్సు : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో కొంత అనుకూలంగా ఉంటుంది. రావలసిన బకాయిలు వసూలవుతాయి. చేపట్టిన పనులు మీ జీవిత భాగస్వామి సహాయంతో విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ అనారోగ్యాల కారణంగా ఇబ్బంది పడే అవకాశముంది.

మకరం : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. మీకు ఇష్టమైన వారితో ఉన్న మనస్పర్థలు తొలగి పోతాయి. మీ ప్రేమను వ్యక్తం చేయగలుగుతారు. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. మీ సంతానం కారణంగా ఆనందం పొందుతారు. మీ సృజనాత్మకత ప్రశంసలు పొందుతుంది.

కుంభం : ఆరోగ్య విషయంలో సాధారణంగా ఉంటుంది. నేత్ర సంబంధ అనారోగ్యం కానీ, మానసిక ఆందోళన కానీ ఉంటుంది. ఎక్కువ ఆహారం తీసుకోవడం మంచిది కాదు. మానసికంగా ఒంటరితనాన్ని అనుభవిస్తారు. సంగీతం వినడం లేదా ఏదైనా వినోద కార్యక్రమంలో పాల్గొనటం మంచిది.

మీనం : ఈ రోజు ప్రయాణాలకు, నూతన మార్పులకు, వాహన కొనుగోళ్లకు అనుకూలంగా ఉంటుంది. మీ కుటుంబ సభ్యులతో కలిసి విందు, వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక స్థితి మెరుగవుతుంది. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. మీ ఆలోచనలకు, సృజనాత్మకతకు ప్రశంసలు లభిస్తాయి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే

చర్యలు తప్పవు

సీపీ గొట్టె సుధీర్‌బాబు



నయీంనగర్, డిసెంబర్ 30 : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ సుధీర్‌బాబు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని నగరంలో పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి చర్యలు చేపడుతామన్నారు. మద్యం సేవించిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకోనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వాహనంపై ఇద్దరికి మించి ప్రయాణించొద్దని, రోడ్డుపై వెళ్లే వారికి ఇబ్బంది కలిగే విధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే చర్యలకు పాల్పడితే కఠినం గా శిక్షిస్తామని హెచ్చరించారు. అర్ధరాత్రి తర్వాత మద్యం విక్రయించొద్దని అన్నారు. నూతన సంవత్సర వేడకలను యువత ఇంట్లోనే జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు సీపీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కోటను సందర్శించిన

హంపీ పీఠాధిపతి

ఖిలావరంగల్, డిసెంబర్ 30: ఓరుగల్లు కోటను కర్ణాకటలోని హంపీ పీఠాధిపతి గోవిందానంద సరస్వతి శనివారం సందర్శించారు. కాకతీయుల ఏలుబడిలో చేపట్టిన ఆలయాల నిర్మాణాలను పరిశీలించారు. కీర్తి తోరణాల మధ్యన నక్షత్రాకారంలో శిథిలమైన చెల్లాచెదురుగా పడి ఉన్న స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలోని శిల్పకళాకృతులను ఆసక్తిగా పరిశీలించారు. ఆయన వెంటనే నాగిల్ల షన్ముఖ పద్మనాభ అవధాని మావిల్ల శివకుమార్, ఏఎస్సై, కోట ఇన్‌చార్జి కొత్తపెల్లి శ్రీకాంత్, టీఎస్‌టీడీసీ కోట ఇన్‌చార్జి గంధం రంజిత్‌కుమార్, గైడ్ రవియాదవ్ ఉన్నారు.



ఇంటింటి ప్రచారంలో చేతులు జోడించి ఓటు అడుగుతున్న అభ్యర్థి సరిత



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

అనిశెట్టి సరిత గెలుపుతో డివిజన్ అభివృద్ధి

- పెండింగ్ పనులన్నీ పూర్తవుతాయి
- కాలనీ కమిటీలు, కుల సంఘాలు, షాప్స్ అసోసియేషన్స్ మద్దతు
- ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

నయీంనగర్,డిసెంబర్30 : అనిశెట్టి సరిత గెలుపుతో డివిజన్ రూపురేఖలు మారుపోతాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అన్నారు. 44వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే 8వ బూత్‌లో ప్రచారం చేపట్టారు.టీఆర్‌ఎస్ అభ్యర్థి అనిశెట్టి సరితకు మద్దతు పలికి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజకవర్గంలో టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉందని,టీఆర్‌ఎస్ అభ్యర్థిని ఎన్నుకుంటేనే డివిజన్ త్వరగా అభివృద్ధి చెందుతుందని, నిధులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడవని అన్నారు. గతంలో మురళి చేపట్టిన అభివృద్ధి పనులు సైతం నిలిచిపోకుండా కొనసాగుతాయని సూచించారు. నా నుంచి కూడా డివిజన్‌కు సహాయసహకారాలు అందుతాయని ఎమ్మెల్యే చెప్పారు. అభ్యర్థి సరిత స్థానిక కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా హనుమన్‌నగర్ కాలనీ కమిటీ, వెల్డింగ్ షాప్స్ అసోసియేషన్ హన్మకొండ, డివిజన్‌లోని కుల సంఘాలు సరితకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎమ్మెల్యేకు లేఖ అందించారు. ప్రచారంలో కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, కార్పొరేటర్లు నల్ల స్వరూపరాణి, బోడ డిన్న, రంజిత్‌రావు, సిరంగి సునీల్, గ్రంథాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగుర్ల వెంకన్న, దాస్యం అభినవ్ భాస్కర్, చాగంటి రమేశ్, సదాంత్, డివిజన్ నాయకులు రాచమల్ల రవీందర్, కందికొండ వేణుగోపాల్, కందికొండ పెద్ద రాజు, వెంనూరి వెంకన్న, రంగారెడ్డి, వెలిశోజ్ రమేశ్ పాల్గొన్నారు.



సుమతిరెడ్డిలో ట్రెడిషనల్ డే వేడుకల్లో విద్యార్థినులు

మన సంస్కృతి గొప్పది..

'సుమతిరెడ్డి' ట్రెడిషనల్ డేలో ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి

హసన్‌పర్తి, డిసెంబర్ 30: భారతీయ సంస్కృతిని ప్రపంచ దేశాలు అనుసరిస్తున్నాయని ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనంతసాగర్ సుమతిరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సాంప్రదాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించి మాట్లాడారు. మన పూర్వీకులు అందించిన సంప్రదాయం మనకు గొప్ప వరమన్నారు. ఈ దేశంలో భారతీయులుగా జన్మించడం మనం పూర్వ జన్మలో చేసుకున్న పుణ్యఫలమన్నారు. భారతదేశ సాంప్రదాయాలు, ఆచారాలు, కట్టుబాట్లు ఎంతో గొప్పవన్నారు. వీటి వెనక సైన్స్ దాగి ఉందని గ్రహించాలన్నారు. కళాశాల విద్యార్థులు వివిధ రాష్ట్రాల సంప్రదాయ దుస్తులతో చేసిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి మాట్లాడుతూ పాశ్చ్యాత్య సంస్కృతి పోకడల వల్ల మన సంస్కృతి కనుమరుగయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు సంక్రాంతి రంగవల్లులు, బోగి మంటలు, బతుకమ్మ ఆటపాటలు, దీపావళి టపాసులు, రాఖీ అనుబంధాలు, ప్రేమానురాగాల దాండియా, కోలాటం, ఉగాది సంబురాలు, దసరా వైభవంతో పాటు వివిధ రాష్ట్రాల సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేషదారణాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కూచిపూడి, భరతనాట్యం, శాస్త్రీయ సంగీత లహరి, వివిద నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరెడ్డి, కో-ఆర్డినేటర్ పీ విజయలక్ష్మి, ఏవో వేణుగోపాలస్వామి, విభాగాధిపతులు శ్యాసుందర్, రణదీర్‌రెడ్డి, కుమార్ రెడ్డి, పీఆర్‌వోలు కిరణ్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న సుధాకర్‌రెడ్డి, వరదారెడ్డి

19 మందికి డీటీలుగా

పదోన్నతులు

ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ ఆమ్రపాలి

అర్బన్ కలెక్టరేట్, డిసెంబర్ 30: వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఐదు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 19 మంది సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ ఆమ్రపాలి కాట జారీ చేసిన ఉత్తర్వులను అందజేశారు. వీరిలో మహబూబాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న టీ తరంగిని, జీ కోమల, డీ మాల్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న బీ పద్మాదేవి, పీ రవి, వీ రాజు, వరంగల్ అర్బన్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పీ రోజారాణి, ఏ రాందత్తశర్మ, డీ మమత, పీ కిరణ్‌కుమార్, వరంగల్ రూరల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణ, టీ చక్రపాణి, డీ భద్రు, పీ సంతోష్, జనగామ జిల్లాలో పనిచేస్తున్న ఎస్ కుమారస్వామి, ఎస్ శ్రీనివాసులు, డీ సూర్య, కే కృష్ణ, ఈ శ్రీనివాస్ ఉన్నారు.